# బాధితుల వద్దకే కలెక్టర్



**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 12**

ప్రకాశం భవనంలో మీ కోసం కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు, ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అర్జీ తీసుకొచ్చిన ఓ దివ్యాంగుని సమస్య వినేందుకు వేదికపై నుంచి కిందకు దిగివచ్చి అతని వివరాలను తెలుసుకున్నారు.మీకోసం అర్జీలపరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అధికారులకుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ విశ్వేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు.

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు

## ప్రజాసేవే పరమావధిగా దర్శికి

# అభివృద్ధిని పరిచయం చేద్దాం..

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భవిష్యత్తుకు నారా లోకేష్ భరోసా**

**- లోకేష్ ను కలిసి దర్శి అభివృద్ధిపై చర్చించిన గొట్టిపాటి లక్ష్మి**

**దర్శి పెన్ పవర్ ఆగస్టు 12:**

ఓడిపోయానని కుంగిపోవద్దు. ఎక్కడైతే మనం ఓటమిని చవిచూశామో అక్కడే గెలిచిచూపిద్దాం.. ఇందుకు నన్నే స్ఫూర్తిగా తీసుకుని పనిచేయండి. మీ రాజకీయ భవిష్యత్తుకు నాది భరోసా. మీరు దర్శి నియోజకవర్గానికి అభివృద్ధిని పరిచయం చేసి చూపండి.అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దర్శి టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి భరోసానిచ్చారు. సోమవారం ఆమె నారా లోకేష్ ను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దర్శి అభివృద్ధి ప్రణాళిక పై ఒక అంచనా నివేదిక అందించారు. ఆమెతోపాటు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, కడియాల రమేష్ లు దర్శి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి పై లోకేష్ తో చర్చించారు. దర్శి ప్రాంతంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని..శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణ నిమిత్తం దొనకొండ ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ వంటి జోన్ ఏర్పాటు మంచిదని లోకేష్ దృష్టికి తెచ్చారు. దర్శి పట్టణంలో అభివృద్ధి మౌలిక సదుపాయాలు కల్పన, రోడ్లు, డ్రెయినేజీ విస్తరణ, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి, డిగ్రీ కాలేజీ శాశ్వత భవనాలు, సాగర్ కాలువల మరమ్మత్తులు, అమృత పథకం ద్వారా ప్రతీ ఇంటికీ స్వచ్ఛమైన నీటి పంపిణీ తదితర అంశాలపై సర్వే అంచనాలను గొట్టిపాటి మంత్రి లోకేష్ దృష్టి కి తీసుకెళ్ళి చర్చించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఎన్నికల తర్వాత కూడా ఒక మహిళా డాక్టర్ గా, మహిళా నాయకురాలిగా దర్శి నియోజకవర్గంలో చురుగ్గా పనిచేస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. అతి తక్కువ కాలంలో ప్రజల అభిమానాన్ని చూరగొని టీడీపీ పార్టీ ప్రతిష్ఠను ఇనుమడింపజేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కి భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రజా సంక్షేమ పథకాలు దిగ్విజయంగా సాగుతున్నాయన్నారు. రెండు నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం అనేక అద్భుతాలు చేసిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా అందరూ పనిచేయాలని ఆమేరకు ముందుకు పోవాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కి నారా లోకేష్ భరోసానిచ్చారు. కూటమి పక్ష నేతగా ఇకనుంచి ప్రభుత్వ అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి దర్శి నియోజకవర్గ అభివృద్ధి ని తీర్చిదిద్దాలన్నారు. ఎన్నికలకు ముందు దర్శి నియోజకవర్గంలో తాను నిర్వహించిన యువగళం పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని లోకేష్ హామీనిచ్చారు. ఈమేరకు మంత్రి నారా లోకేష్ కు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కుటుంబం కృతజ్ఞతలు తెలిపి. తమకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు.





## హిందువులపై

# చిన్న చూపా.!

**ఆక్రమణకు గురికాకుండా చూడటం తప్పంటారా -అక్రమం కాదు?... సక్రమమే!**



**బెల్లంకొండ పెన్ పవర్ ఆగస్టు 12**

బెల్లంకొండ మండలం కేంద్రంలో ఉన్న హిందువుల స్మశానంలో అక్రమణం గురికాకుండా ఉండేందుకు హిందువులందరం కలిసి స్మశానంలోని ముందు రోడ్డు వైపు ఉన్న భాగాన్ని. అన్ని కమ్యూనిటీలు ఆర్యవైశ్యులు యాదవులు చాకలోళ్లు పద్మశాలీలు సుగాలీలు మరియు ఇతర కులాల వారందరూ ఐక్యమత్యంతో చందాలు వేసుకొని రేకులు గదులు నిర్మించుకుంటున్నామని దీనికి ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు లేకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ అనుమతులు తీసుకొని మరి గ్రామ లోని హిందూ సాంప్రదాయంతో ఉన్న మత పెద్దలతో సహాయ సహకారాలతో మరియు కలిసికట్టి ఈ గదులు నిర్మాణానికి సహాయ సహకారాలు ఆర్థిక సహకారాలు అందిస్తూ నిర్మాణం జరిగిందని . గత రెండు రోజులు క్రితం ఒక పత్రికలో తప్పుడు కథనం రాయడంతో దానికి గాను హిందువులందరూ కలిసి ఆ వార్తను ఖండిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందని. ఈ గదులు నిర్మాణం ఎవరి పేరు మీద జరుగుతున్నాయి ఎవరి పేరు మీద ఉన్నాయో పూర్తి వివరాలు విలేకరుల ముందు వెల్లడించారు.(1) ఆర్యవైశ్య సంఘం తరపున కొత్త సాయి బాబు ఆధ్వర్యంలో సంఘ పెద్దల ఆర్థిక సహాయ సహకారంతో గది నిర్మాణం జరిగిందని ఈ నిర్మాణానికి ఆ సంఘం పెద్దలందరూ సహకరించారన్నారు.(2) యాదవ సంఘం పెద్దలు. తెల్ల మేకల గురవయ్య. జవ్వాజి పాపయ్య. కందుల వెంకటేశ్వర్లు అలియాస్ మంత్రి. యాదవుల సంక్షేమ సంఘం తరపున గదులు నిర్మాణానికి సహాయపడ్డారు.(3) రజక సంఘం నుండి సత్తనపల్లి రాముడు. రెంటాల శ్రీనివాస్. వారి సంఘ పెద్దల ఆర్థిక సహాయ సహకారాలతో గదులు నిర్మాణం జరిగింది. ఇలా బెల్లంకొండ గ్రామంలోని హిందువులందరూ ఐక్యమత్యంతో కలిసికట్టుగా చందాలతో రేకులు గదులను నిర్మాణం చేసుకోవడం జరిగింది.ఇది ఎవరి లబ్ధి కోసమో గదులు నిర్మాణం జరగలేదని. హిందువుల యొక్క కార్యక్రమాలకు మరియు ఆర్థికంగా కనీసం దహన సంస్కారాలు జరుపుకునేందుకు ఇబ్బంది పడే వారిని ఉద్దేశించి మరియు డబ్బులు లేనివారి కోసం వారికి ఉపయోగపడేందుకే ఈ గదులు నిర్మాణం చేపట్టడం జరిగిందని.. వాస్తవాలు తెలియకుండా అవస్థ వాళ్లతో కొన్ని పత్రికల్లో ప్రచురించడం సమంజసం కాదని పత్రిక విలేకరులు పూర్తి సమాచారం తీసుకొని వార్తలు ప్రచురించాలని విన్నవించుకున్నారు. ఇలా ప్రజాస్వామ్యంలో అవాస్తవాలతో ప్రచురిస్తే హిందూ సంప్రదాయం హిందువులకు మనోభావాలు దెబ్బతినే విధంగా ఉంటాయని. ఇప్పటికైనా పత్రికా విలేకరులు సత్య ప్రచారాలు చేయకుండా వాస్తవాలపై రాస్తే బాగుంటుందని బెల్లంకొండ హిందూవ సమాజ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో నిడమానురి పిచ్చయ్య. జవాజీ బుల్లక్కయ్య. జవాజి వీరస్వామి. కందుల పున్నారావు. కందుల వెంకటేష్ శంకరు. తోనుగుంట్ల కోటేశ్వరరావు. గుంటూరు శ్రీను. తూనుగుంట్ల సుధీర్ గుంటూరు సాంబశివరావు. బండి శీను పురుషోత్తపట్నం పుల్లారావు. తదితర హిందువ సంఘ మత పెద్దలు పాల్గొన్నారు.

## పేకటరాయుళ్లపై పోలీసుల ప్రతాపం అంటూ

# ప్రసార మాధ్యమాల్లో హల్ చల్

**ఆదివారం తాటిచర్ల పొలాల్లో పేకాట ఆడుతూ పోలీసులు పట్టుబడిన 5 మంది.**

**వారి వద్ద నుండి 3080 రూపాయలు స్వాధీనం చేసుకున్న పోలీసులు.**

**స్టేషన్కు తరలించి స్టేషన్ బెయిల్ పై విడుదల.**

**తమను కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు తీవ్రంగా కొట్టారంటూ గిద్దలూరు ఆసుపత్రిలో చేరిన పేకాట రాయుళ్లు .**

**కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు.**

**పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లుగా వెల్లడి.**

**పేకాట ఆడుతూ మూడో పర్యాయం పట్టుబడ్డంతో సున్నితంగా మందరించామంటూ ఎస్సై వివరణ.**

**ఉద్దేశపూర్వకంగా, కక్ష సాధింపుగా మందలించలేదని వివరణ.**

**బాధితులు, బాధిత కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు అర్థం చేసుకోవాలంటున్న ఎస్సై మధుసూదన్ రావు.**



పేకాట ఆడుతూ పోలీసులు పట్టుబడిన 5 మంది.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేకాట రాయుళ్లు.

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 12**

పేకాట ఆడుతూ పట్టుబడిన ఐదు మందిలో ముగ్గురిపై కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు ప్రతాపం చూపించి గాయపరిచారని పేర్కొంటూ ఆదివారం రాత్రి నుంచి ప్రసారమాధ్యమాల్లో ప్రసారాలు హల్చల్ చేస్తున్నాయి. వివరాల్లోకెళితే కొమరోలు మండలం తాటిచర్ల గ్రామ సమీపంలో ఆదివారం సాయంత్రం పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లుగా పక్కా సమాచారం అందడంతో తాము శిబిరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదు మందిని అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి 3080 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లుగా కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు ఆదివారం పాత్రికేయులకు సమాచారం అందించారు. ఆ మేరకు సోమవారం వార్తా పత్రికలలో వార్తలు వెలువడ్డాయి. అయితే తమను ఆదివారం సాయంత్రం పోలీస్ స్టేషన్ కు తరలించి తమలో ముగ్గురిని ఎస్ఐ మధుసూదన్ రావు సీసీ కెమెరాలలో చిత్రీకరణ జరగకుండా జాగ్రత్తలు తీసుకొని తీవ్రంగా కొట్టారని, ఆ మేరకు తాము తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చేరవలసి వచ్చిందని తాటిచెర్ల పొలాల్లో పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడినవారిలో ముగ్గురు ఆదివారం రాత్రి మీడియాకు తెలిపారు. దీనితో ఆ వార్త ప్రసారమాధ్యమాల్లో ఆదివారం రాత్రి నుంచి హల్చల్ చేస్తున్నది. బాధిత కుటుంబ సభ్యులు, కొందరు ప్రజా ప్రతినిధులు ఎస్సై మధుసూదన్ రావు వ్యవహరించిన తీరు ను ఖండిస్తూ విమర్శించారు. అంతేకాక పోలీసులు వ్యవహరించిన తీరుపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లుగా కూడా వారు ప్రకటించారు. అయితే పేకాట రాయుళ్ల ,వారి కుటుంబ సభ్యులు , కొందరు ప్రజాప్రతినిధులు చేస్తున్న ఆరోపణలపై సోమవారం పాత్రికేయులు కొమరోలు ఎస్సై మధుసూదన్ రావును వివరణ కోరారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇటీవల కొమరోలు మండలంలోని పలు గ్రామాలలో పేకాట జరుగుతున్నట్లుగా తమకు పక్కా సమాచారం అందడంతో తమ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాము వెళ్లి వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్ బెయిల్ పై వారిని విడుదల చేస్తూ వచ్చామని తెలిపారు. పేకాట వలన కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయనే ఆలోచనతోనే తాము పేకాటను ,ఇతర జూదాలను అరికట్టేందుకు, మండలంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఆదివారం సాయంత్రం తాటిచెర్ల పొలాల్లో పేకాట ఆడుతున్నట్లుగా పక్కా సమాచారం అందడంతో తాను తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని అక్కడ పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నామని, వారి వద్ద నుంచి 3080 రూపాయలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అనంతరం వారిని ఆటోలో సాయంత్రం 6 గంటల సమయంలో కొమరోలు పోలీస్ స్టేషన్ కు తరలించి స్టేషన్ బెయిల్ పై రాత్రి 7:00 సమయంలో విడుదల చేశామని ఆయన వివరించారు. అయితే పట్టుబడిన 5 మందిలో ముగ్గురు గతంలో కూడా పేకాట ఆడుతూ రెండు పర్యాయాలు పట్టు పడ్డారని, ఆదివారం నిర్వహించిన దాడిలో మరో పర్యాయం కూడా వారు పట్టుబడంతో ఇలాంటి జూదాలకు మరొక పర్యాయం పాల్పడవద్దంటూ వివరిస్తూ వారిని సున్నితంగా మందలించామని ఆయన వివరించారు. పట్టుబడిన 5 మధ్యలో ఒకరు విశ్రాంత ఉపాధ్యాయుడు కాగా, మరొకరు అనారోగ్యంతో బాధపడుతున్నట్లుగా గుర్తించామన్నారు. కేవలం వారి కుటుంబాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మాత్రమే వారిని మందలించామే, తప్ప కక్ష సాధింపు కానీ ,ఉద్దేశపూర్వకంగా గాని వారిని మందలించలేదని ఎస్సై మధుసూదన్ రావు వివరించారు. గతంలో అల్లినగరం ,ఎర్రపల్లె, బ్రాహ్మణపల్లె, తాటిచెర్ల తదితర గ్రామాల పొలాల్లో నిర్వహించిన పేకాట శిబిరాలపై కూడా తాము దాడులు చేసి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించి స్టేషన్ బెయిల్ పై విడుదల చేశామన్నారు. ఇదే సమాచారాన్ని తాను పోలీసు ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు.



కొమరోలు ఎస్ఐ మధుసూదన్ రావు

అయితే గతంలో రెండు పర్యాయాలు పేకాట ఆడుతూ పట్టుబడి వ్యక్తులే మళ్లీ ఆదివారం నిర్వహించిన దాడిలో పట్టుబడ్డంతో, వారి కుటుంబాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని వారిని మందలించవలసి వచ్చిందని ఎస్సై మధుసూదన్ రావు వివరించారు. కావున కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు లోనై ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతోనే తాను పేకాటరాయుళ్లను సున్నితంగా మందలించానే తప్ప , మరో ఉద్దేశం కాదని పేకాట ఆడుతూ పట్టుబడిన వారు ,వారి కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు కూడా అర్థం చేసుకోవాలని ఎస్సై మధుసూదన్ రావు వివరించారు.

## వివోఏ పై

# రాజకీయ ఒత్తిళ్లు



**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 12**

తిమ్మసముద్రం వివోఏ పై రాజకీయ వత్తిళ్ళు చేస్తూ, రాజకీయ వేదింపులు చేయటం సరైన పద్దతి కాదని మండల గ్రామ సమైక్య సంఘాల సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ, ఏపీఎం కు వినతి పత్రం అందించారు.తిమ్మసముద్రం గ్రామంలో శ్రీషిరిడిసాయిబాబా గ్రామైఖ్య సంఘం విఓఏ రాచూరి మాధవిను రాజకీయ కక్షతో తొలగించే కార్యక్రమం చేస్తున్నారని సిపియం మండల కార్యదర్శి టి శ్రీకాంత్ సిఐటియు మండలకార్యదర్శి జి బసవపున్నయ్య లు పేర్కొన్నారు.సోమవారం మండలకేంద్రమైన నాగులుప్పలపాడు వెలుగు కార్యాలయంలో ఆసంఘం లోని 36 గ్రుపుల లీడర్లతో నిరసన కార్యక్రమం నిర్వహించి ఏపిఎం హనుమంతరావుతో చర్చలు నిర్వహించారు.ఈసందర్బంగా లీడర్లతో కలిసి వారు మాట్లాడుతూ గ్రూపు లీడర్లతో సంబందంలేకుండా విఓఏను మార్చడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.వెంటనే గ్రామంలో విఓఏ పరిధిలో ఉన్న డ్రాక్రా గ్రూపులు లీడర్లు సభ్యులతో సమావేశం నిర్వహించి మెజారిటీ సభ్యుల నిర్ణయం ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు రాజకీయ నాయకుల వత్తిడికి లొంగి ఇలాంటిచర్యలకు పాల్పడం మంచి పద్ధతి కాదన్నారు. మాధవి గత 25సంవత్సరాల నుండి విఓఏగా సేవలందిస్తూ ఆమెపరిధిలో ఉన్న 36 గ్రూపులకు ఎటువంటి ఇబ్బందులు కలగకండా సేవలు చేస్తుందని ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా ఇప్పటివరకు పనిచేయడంతో తిరిగి ఆమెనే ఎన్నుకోవడం జరుగుతుందని గ్రూపుల లీడర్లుతెలిపారు.అటువంటి ఆమెను తొలగించడమేమిటని ఏపిఎం ను నిలదీసారు. తక్షణమేఏపిఎం ఈసమస్యను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని మహిళలు హెచ్చరించారు.అనంతరం ఏపిఎం కు వినతిపత్రం అందచేసారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే అశోక్ రెడ్డి లక్ష్యం

## పూసలబజారులో మంచినీటి బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణకిషోర్ రెడ్డి





గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 12

గిద్దలూరు పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి లక్ష్యమని ఆయన సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని కొంగలవీడు రోడ్డు, పూసలబజారులో ప్రజల త్రాగునీటి సమస్య పరిష్కారానికి మంచినీటి బోరును మంజూరు చేయించటం దాని నిర్మాణానికి సోమవారం. కొబ్బరికాయ కొట్టి బోరును ప్రారంభించారు కూడా 'త్రాగునీటి సమస్య పై వెంటనే స్పందించి బోరు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కు స్థానిక మహిళలు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. ఈ సందర్భంగా కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిస్కారానికి కృషి చేయటమే తమ ప్రధాన లక్ష్యమన్నారు ఇటీవల గుండ్లమోటు నుండి వచ్చే నీటిని ప్రత్యేక పైపు లైన్ ద్వారా నేరుగా కొండ పై ఉన్నా సంపు ను నింపి పట్టణం మొత్తం సరఫరా చేయటం జరుగుతుంది ని పలితంగా నీటి ఎద్దడిని అధిగమించామని పేర్కొన్నారు గత తెలుగుదేశం హయాంలోనే గుండ్లమోటు వద్ద బోర్లు వేయించి గిద్దలూరు పట్టణంలో నీటి ఎద్దడిని నివారించి ఘనత ఆశోక్ రెడ్డిదేనన్నారు కాకుండా శాశ్విత పరిష్కారం కోసం రామన్న కత్తువ నుండి నీటిని పైపు లైన్ ద్వారా గిద్దలూరుకు తేవాలని అందుకు నిధులు మంజూరు చేయించి టెండర్లు పిలవడం జరిగిందని కానీ తరువాతి వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఆపథకానికి తిలోదకాలు విడిచిందిని విమర్శించారు ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిస్కారనికే ప్రాధాన్యత ఇస్తుందని కృష్ణకిషోర్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషావలి, నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, స్థానిక కౌన్సిలర్ బిల్లా జయలక్ష్మి, బిల్లా రమేష్, వేములపాటి చంటి, చెన్నయ్య, ముద్దార్స్ శ్రీనివాసులు, షేక్ అహమ్మద్ బాషా, ప్రసాద్, చక్రీ మరియు స్థానిక మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీల్లో సత్తా చాటిన నిర్మలా కాన్వెంట్ విద్యార్థులు



పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 12

విజయవాడలో ఆదివారం నాడు జరిగిన జాతీయస్థాయి కరాటే, కుంగ్ ఫు పోటీల్లో స్థానిక నిర్మలా కాన్వెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు చిట్టెమ్మ లక్కీ షోలోమ్ నందు, అలాగే మరో విద్యార్థి రాకేష్ స్పార్క్ లింగులో తమ ప్రతిభ చూపించి గోల్డ్ మెడల్ సాధించారు ఆయా పోటీల్లో తమ ప్రతిభను చాటి గోల్డ్ మెడల్స్ ను సాధించిన పాఠశాల విద్యార్థులు రాకేష్, చిట్టెమ్మలతోపాటు కరాటే మాస్టర్ జానీ భాష ను పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ రూబీ, హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ రాణి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## భవనారాయణ స్వామి వారి రథాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు





పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 12

బాపట్ల పట్టణం లో తూర్పు సత్రం లో నూతనం గా నిర్మిస్తున్న భావ న్నారాయణ స్వామి వారి రథాన్ని పరిశీలించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథ పాలకుల దినోత్సవం

గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 13

శాఖా గ్రంథాలయం లో సోమవారం. గ్రంథాలయ పితామహులు స్వర్గీయ ఎస్సార్. రంగాణాథన్ జయంతిని పురస్కరించుకొని గ్రంధపాలకుల దినోత్సాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆజాదీ కా అమృత్ మహోత్సవావ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో జాతియ జెండాలా ప్రదర్శన నిర్వహించి స్వాతంత్ర్య సమర వీరులను స్మరించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



### పంట పండించే

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### కందుల కృష్ణ బాబు



ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 12

నిత్యం పొలంలో పనిచేస్తు పంట పండించే రైతులకు 80% రుణాన్ని ప్రభుత్వం అందించి రైతులను ఆదుకోవాలని కందుల కృష్ణబాబు అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు నిత్యం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు. సంవత్సరమంతా పొలంలో పనిచేసే పంట చేతికి వచ్చిన తర్వాత గిట్టుబాటు ధర లేక రైతు తన బాధ ఎవరికి చెప్పుకోవాలో తెలియక గిలగిలలాడిపోతున్న రైతు బాధలను ప్రభుత్వం ఆదుకోవాలి. పండగలు పబ్బాలు కూడా మానుకొని సంవత్సరమంతా పొలంలో పనిచేసి పంట చేతికి వచ్చిందన్న సంతోషం,కుటుంబ సభ్యులతో పంచుకునే లోపే అప్పుల వాళ్ల వేధింపులు భరించలేక రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు దేశంలో ఎన్నో చూశాం.మధ్య దళారీలు అంతా సిండికేట్ అయ్యి ధరలు తగ్గించి పంటను తక్కువ ధరకు కొని రైతుని ఇబ్బంది పెడుతున్నారు.రైతులు పండించిన పంటను ప్రభుత్వం గిట్టుబాటు ధరకే కొని రైతన్నకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.రైతుకి విశ్రాంతి లేదు,కష్టం వచ్చినా, నష్టం వచ్చిన,అప్పుల్లో కూరుకుపోయిన,భూమిని నమ్ముకొని పంట పండించే రైతును ప్రభుత్వం ఆదుకోవాలని కృష్ణ బాబు తెలిపారు.అతివృష్టి,అనావృష్టి, ధరలు లేకపోవడం,కల్తీ విత్తనాలు,కల్తీ మందులను, ప్రభుత్వం అరికట్టి రైతన్నలను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.కొత్త వైరస్ లు పంటలను నాశనం చేస్తుంటే ఎంత కష్టమైనా వాటిని ఎదుర్కొని రైతు మాత్రం దిక్కు దిక్కుతోచని స్థితిలో ఉంటున్నాడు.వ్యవసాయం మానలేక పంటలు పండిస్తూ దేశానికి అన్నం పెట్టే రైతులు ఎంతోమంది ఆత్మహత్యలకు గురవుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం పంట పండిస్తున్న రైతులను గుర్తించి 80% రుణాన్ని బ్యాంకుల ద్వారా సున్నా వడ్డీతో అందించే ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే చాలా మంది రైతులు వ్యవసాయాన్ని వదిలే పరిస్థితిలో ఉన్నారు. వ్యవసాయం చేసేవారు లేక,పంటలు పండించే రైతులు లేకపోతే దేశం అధోగతి పాలవుతుంది. రైతులను పూర్తిస్థాయిలో ఆదుకునేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టాలని.రైతన్నలను ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలి.

### నిస్వార్థమైనటువంటి సేవలను గుర్తించిన

# ఫేస్ యూనివర్సిటీ జర్మనీ

గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 12

గిద్దలూరులో ఏర్పాటు చేసిన సంజీవిని అనాధ వృద్ధాశ్రమం నిర్వాహకులు ఓబులాపురం రాజశేఖర్ కు అరుదైన గౌరవం దక్కిందిల ఆటో తోలుకుంటూ జీవనం సాగిస్తున్న ఓబులాపురం రాజశేఖర్ గిద్దలూరు లో సంజీవిని అనాధ వృద్ధాశ్రమానికి ' సంజీవని ఎడ్యుకేషన్ గురుకుల స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వహిస్తున్నారు. కడప జిల్లా బద్వేల్' పోరుమామిళ్ల ప్రాంతాలలో ఎంతోమందికి ఆకలి తీర్చారు కరోనా సమయంలో ఎంతోమంది అనారోగ్యంతో బాధపడుతూ ఆకలితో అలమటిస్తున్న వారిని గుర్తించి వారికి అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలలో హాస్పిటల్లో అనారోగ్యంతో బాధపడుతూ రక్తహీనత యాక్సిడెంట్లు డెలివరీ కేసులకు అత్యవసర పరిస్థితులలో సంజీవిని బ్లడ్ డొనేషన్ గ్రూప్ ద్వారా ఎంతో మందికి ఉచితముగా రక్తదానం వంటి కార్యక్రమాలను గుర్తించిన ఫేస్ యూనివర్సిటీ భారతరత్న అవార్డు ప్రధానం చేశారు సంజీవిని అనాధ వృద్ధాశ్రమం సంజీవిని ఎడ్యుకేషన్ గురుకుల స్వచ్ఛంద సంస్థకు గుర్తింపు




తీసుకొచ్చినటువంటి దాతలకు రాజశేఖర్ కృతజ్ఞత తెలిపారు. పాండిచ్చేరి అవార్డు ప్రధాన కార్యక్రమానికి సహకరించినటువంటి దాతలు శ్వేత శారీస్ పాండురంగ స్వామి సూర్యవంశావళి సురేష్ సుబ్రహ్మణ్యం ల సహకారంతో పాండిచ్చేరి వెళ్లి అవార్డు స్వీకరించానని రాజశేఖర్ తెలిపారు.

### రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు

# ఋణపడి ఉంటాం

### -రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు బట్టు.



భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 12

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా కూటమి ప్రభుత్వం ముందు సాగుతున్నదని వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు, గ్రామపంచాయతీ సభ్యులు బట్టు మల్లికార్జునరావు అన్నారు.సోమవారం భట్టిప్రోలు ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు,గ్రామ స్వరాజ్యమే దేశ ప్రగతికి మార్గమన్న మహాత్మ గాంధీ మాటలను స్ఫూర్తి తో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని పంచాయతీలను బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని మల్లికార్జునరావు పేర్కొన్నారు. 34 సంవత్సరాల నుండి స్వాతంత్ర్య,గణతంత్ర దినోత్సవ వేడుకలను జరిపేందుకు ఇచ్చిన జీవోను మార్చి కొత్తగా నిధులను భారీగా పెంచుతూ జీవో విడుదల చేసిన సందర్భంగా మల్లికార్జున రావు హర్షం వ్యక్తం చేస్తూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్రమంతటా పంద్రాగస్టు వేడుకలు పండుగ వాతావరణంలో జరగాలనే ఆకాంక్షతో జెండా పండుగ నిధులను పంచాయితీలకు భారీగా పెంచటం ఎంతో అభినందనీయమని బట్టు పేర్కొన్నారు.ఆగస్టు 15న జెండా వందనం గ్రామ గ్రామాన పండగలా చేసే విధంగా 5 వేల జనాభా కంటే తక్కువగా జనాభా ఉన్న పంచాయతీలకు రూ 100ల నుంచి రూ 10 వేల కు,5 వేలకు మించి జనాభా దాటిన పంచాయతీలకు రూ 250 ల నుంచి రూ 25 వేల కు పెంచిన క్రమంలో రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మల్లికార్జునరావు తెలిపారు. సర్పంచ్ లు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు సగర్వంగా గ్రామంలోని అందరినీ పంచాయతీ కార్యాలయాలకు ఆహ్వానించి జెండా వందనంను,ఒక పండుగలా నిర్వహించుకునేలా కూటమి ప్రభుత్వం నిధులు ఇస్తున్న క్రమంలో మల్లికార్జునరావు ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా ఎస్పీని కలిసిన గిద్దలూరు ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి



గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 12

ప్రకాశం జిల్లా, నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఏ ఆర్ దామోదర్ ను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబందించిన పలు అంశాల పై చర్చించారు.

## గిద్దలూరు ఎమ్మెల్యేను సన్మానించిన విద్యా కమిటీ చైర్మన్లు





గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 12

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని స్కూల్ మ్యానేజ్మెంట్ కమిటీ ఎన్నికల్లో ఎన్నికైన కమిటీ చైర్మన్లు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్లుగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పందిళ్లపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యాకమిటి చైర్మన్ ముక్కు కృష్ణంరాజు, బెస్తవారిపేట మండలం, పాపాయిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నీలంరాజు నారాయణ ' ఆవుల శ్రీనివాస రెడ్డి, యర్రంశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు టు అమరావతి హైవే లో రెండు బొలెరో వాహనాలు డి..!

### డ్రైవర్లకు బలమైన గాయాలు



గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 12

అమరావతి - అనంతపురం హైవే పై సోమవారం ఉదయాన్నే 8 గంటల సమయంలో గిద్దలూరు సమీపంలోని గుమ్మళ్ల పల్లె అడ్డ రోడ్డు వద్ద రెండు బొల్లెరా వావహనాలు ఎదురుగా డీ కొన్నాయి రెండు వాహనాలు నుజ్జు నుజ్జు అయ్యాయి ఇరువురు డ్రైవర్లకు ఈ సంఘటనలో బలమైన గాయాలు తగిలాయి స్థానికులు గమనించి గాయాలపాలైన డ్రైవర్లను 108 సహాయంతో గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స జరిపించారు గిద్దలూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా గ్రంథ పాలకుల దినోత్సవం



గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 13

శాఖా గ్రంథాలయం లో సోమవారం. గ్రంథాలయ పితామహులు స్వర్గీయ ఎస్సార్. రంగాణాథన్ జయంతిని పురస్కరించుకొని గ్రంధపాలకుల దినోత్సాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆజాది కా అమృత్ మహోత్సవావ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో జాతియ జెండాలా ప్రదర్శన నిర్వహించి స్వాతంత్ర్య సమర వీరులను స్మరించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# 1.5 కిలోల గంజాయి పట్టుకున్న పోలీసులు



**పొన్నూరు పెన్ పవర్ ఆగస్ట్ 12**

గంజాయి కలిగి ఉన్న నలుగురు యువకులను అరెస్టు చేశామని పొన్నూరు పట్టణ సీఐ పీ.భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరో యువకుడు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.వీరిలో ఇద్దరిదీ గుంటూరు,పొన్నూరు ఒకరిది ఇంకొకరిది చిన్న కొండ్రు పాడు అన్నారు.దీనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచామని తెలిపారు.ఒక నిందితుడు పరారీలో ఉండటం వలన్ అతని కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# రెవిన్యూ సమస్యలు పరిష్కరించండి

**ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు**



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 12**

జిల్లాలో నెలకొన్న రెవిన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కోరారు. సోమవారం ప్రకాశం జిల్లా, ఒంగోలు లోని కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సంబంధించి ముందస్తు సమావేశం నిర్వహించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తూమాటి మాధవరావు మాట్లాడుతూ నిషేధిత భూములు, అసైన్డ్ భూముల సమస్యలు, భూముల అన్యాక్రాంతం, భూముల ఆన్లైన్ సమస్యల పై నిమ్జ్ ప్రాజెక్టు కు సంబంధించిన భూములపై చర్చించారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీ






**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 12**

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సహకార శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాల విధ్యార్ధులు, విధ్యార్ధినులతో సోమవారం కందుకూరులో ర్యాలీ నిర్వహించారు. కందుకూరు సబ్ కలెక్టర్ విధ్యాధరి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఈ ర్యాలీ పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద అంబేడ్కర్ విగ్రహం వరకు కొనసాగినది. ర్యాలీ దారి పొడవునా విధ్యార్ధులు, విధ్యార్ధినుల హర్ ఘర్ తిరంగా నినాదంతో దద్దరిల్లినది. విభాగేయ సహకార అధికారి కె.రావిచంద్రా రెడ్డి, ఉపవిభాగేయ సహకార అధికారి కె.వి.సుబ్బారావు, ఇతర సహకార సిబ్బంది, ఉన్నత బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, వారి సిబ్బంది, డిప్యూటీ తహసీల్దార్లు వి.బ్రహ్మయ్య, కె.లక్ష్మీ ప్రసన్న, రెవెన్యూ శాఖ ఉద్యోగులు, పిడిసిసి బ్యాంక్ సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం

**త్రిపురాంతకం పెన్ పవర్ ఆగస్టు 12**

త్రిపురాంతకం మండలంలో మండల పరిషత్ కార్యాలయం నందు జి పి డి పి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై మూడు రోజుల శిక్షణ లో భాగంగా మొదటి రోజు పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు, కార్యాలయపు సిబ్బంది పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు గొట్టేముక్కల రిబ్కా , మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరప్రసాద్ ,మరియు మండల విస్తరణ అధికారి ఎన్ మురళీమోహన్ పాల్గొన్నారు.



# విద్యార్ధులకు నోటు పుస్తకాలు పంపిణీ





**ఉలవపాడు పెన్ పవర్, ఆగస్టు12**

మండలంలోని జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 140 మంది విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, బ్యాగులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పంపిణీ చేశారు. హేచరీస్ యజమానుల ఆధ్వర్యంలో, కాలేజీ విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయగా ఆ కార్యక్రమాన్ని కూడా ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించి హేచరీస్ యజమానులను అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సగం విద్యాసంవత్సరం పూర్తయ్యాక విద్యార్థులకు పుస్తకాలు ఇచ్చేవారని, ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో, విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పుస్తకాలు అందించడం సంతోషమన్నారు. తల్లిదండ్రులు



ఎంతగా కష్టపడుతున్నారో ప్రతి విద్యార్థి తెలుసుకొని, వారి ఆశయాలు కలలు ఫలించేలా చదివి, మంచి భవిష్యత్తు సంపాదించుకోవాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. నియోజకవర్గంలోని అన్ని కాలేజీలు, హైస్కూళ్లలో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు ప్రతిఏటా ప్రోత్సాహక బహుమతులు సొంతగా అందజేస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. కాలేజీ ఆవరణలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి పాములు, తేళ్లు చేరుతున్నాయని ఉపాధ్యాయులు తెలపడంతో, వెంటనే సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యే ని కాలేజీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ గోపీచంద్ ప్రకాష్, ఎంఈఓ రమణయ్య, ఉన్నత పాఠశాల హెచ్ఎం శివనాగేశ్వరరావు, సంధ్యా హేచరీస్ నిర్వాహకులు సుబ్బాజీ, పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# పొగాకు రహిత సమాజం కోసం కృషి చేయాలి





**బాపట్ల పెన్ పవర్ ఆగస్టు 12:**

పొగాకు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని బాపట్ల ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల ఇన్చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎన్. వినోద అన్నారు. సోమవారం కళాశాలలో పొగాకు ఉత్పత్తులు ,వాటి వలన జరిగే నష్టాలు అనే అంశం పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పొగాకు వినియోగం వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఆరోగ్యకరమైన పొగాకు రహిత వాతావరణాన్ని ప్రోత్సహించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేయాలన్నారు. కళాశాల ఆ ధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, పొగాకు వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడంతోపాటు పొగాకు రహిత జీవితాన్ని గడపడానికి విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. పొగాకు రహిత వాతావరణాన్ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యత సమాజానికి దాని వలన కలిగే దీర్ఘకాలిక ప్రయోజనాలపై వక్తలు ఆలోచనలను పంచుకున్నారు. ఆరోగ్యకరమైన క్యాంపస్ను రూపొందించడంలో తమ సమిష్టి నిబద్ధతను చూపుతూ ప్రతిజ్ఞ చేయడంలో విద్యార్థులతో అధ్యాపకులు కలిసి పాల్గొన్నారు. ఎన్ ఎస్ ఎస్ అధికారులు డాక్టర్ బ్లెస్సి సాగర్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలసిన జనసేన నాయకులు



**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 12**

గుడ్లూరు మండల తహశీల్దార్ స్వర్ణను మండలానికి చెందిన జనసేన నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు తహశీల్దార్ తో గుడ్లూరు మండలంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై చర్చించడం జరిగిందని జనసేన నాయకులు తెలిపారు. తహశీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో మండల అధ్యక్షులు శానం రాజేష్, నాయకులు సన్నిశెట్టి గిరిబాబు, కొలకలూరి ఆమోస్, అక్కలగుంట రంగసాయి, కొట్టే పుల్లయ్య, పసుపులేటి మస్తాన్, శివ, తిరుపాలు, కొణిదల సిద్దయ్య, తేలప్రోలు శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగ నిర్మాత విగ్రహం జోలికి వస్తే సహించం

## మేజర్ సర్పంచి చిత్తూర్ హారిక

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 12**

విజయవాడ నడిబొడ్డున వైస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంపై టిడిపి కార్యకర్తలు, అల్లరి మూకలు దాడి చేయడం జాతిపై జరిగిన దాడిగ భావించి మండల కేంద్రం దోర్నాలలోని నటరాజ్ సెంటర్ నందుగల అంబేద్కర్ విగ్రహం వద్దవైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటి పర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పట్టణంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ సర్పంచ్ చిత్తూరు హారిక వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి ఎస్సీ సెల్ నాయకులు కోడి మోహన్ మాట్లాడుతూ ఇటీవల విజయవాడలోని అంబేద్కర్ విగ్రహంపై దాడి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన రెండు నెలల వ్యవధిలో అరాచకాలు దాడులు జరుగుతున్నాయని, ప్రజలంతా ఇబ్బందులు, భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వాటిని తప్పుదారి పట్టిస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. గతంలో ఎప్పుడు కూడా శిలాఫలకాలను, విగ్రహాలను ధ్వంసం చేయలేదని ఇప్పుడు కొత్త సంస్కృతి మొదలైందన్నారు.. రాజ్యాంగ నిర్మాత విగ్రహం జోలికి వస్తే సహించబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గుమ్మ యల్లేష్ చిన్న గుడిపాటి సర్పంచి వల్లపునేని పవన్ కుమార్. వెన్న వెంకటేశ్వర రెడ్డి ఒంటెరు నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ రావిక్రింది రామారావు ఎస్టీ సెల్ నాయకులు వెంకటేశ్వర్లు. లాలూ నాయక్ మాండ్ల వెంకటేశ్వర్లు ఎం రమణయ్య. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు నాయకులు బహుజన దళిత వర్గాల ప్రజలు పాల్గొన్నారు.







# భారతీయ అంతరిక్షరంగ పితామహుడు "డాక్టర్ విక్రమ్ సారాభాయ్ "



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 12**

సుప్రసిద్ధ భారతీయ భౌతిక శాస్త్రవేత్త,ఖగోళశాస్త్రవేత్త, గొప్ప పారిశ్రామికవేత్త, భారతీయ అంతరిక్ష పరిశోధన వ్యవస్థకు ఆధ్యుడు.." డాక్టర్ విక్రం సారాభాయ్".. భారతీయ అంతరిక్ష రంగాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నాటి రోహిణి నుండి నేటి చంద్రయాన్ -2 వరకు అప్రతిహతంగా మన విజయ పరంపర కొనసాగడానికి విక్రమ్ సారాభాయ్ బంగారు బాట వేశారని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూపరెడ్డి పేర్కొన్నారు సోమవారం ప్రజానాట్యమండలి వేదికపై జరిగిన కార్యక్రమంలో



అంతరిక్ష పరిశోధన వ్యవస్థకు ఆధ్యుడు.." డాక్టర్ విక్రం సారాభాయ్ ని గురించి ప్రసంగించారు. ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని మానవ సమాజ సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవడంలో మనము ఎవరికీ తీసుపోకుండా ఉండాలని చెప్పిన మహా మేధావి డాక్టర్ విక్రమ్ సారాభాయ్ అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మన దేశం గణనీయంగా అభివృద్ధి సాధించింది. ఇస్రో ఏర్పాటుతో అంతరిక్ష రంగంలో భారత్ అమెరికా వంటి అగ్ర దేశాల సరసన చేరిందని. సతీష్ దావన్, విక్రమ్ సారాభాయ్ వంటి వారు చేసిన కృషి ఫలితంగా భారత దేశంలో అంతరిక్ష రంగ పరిశోధనకు గట్టి పునాదులు పడ్డాయన్నారు. భారతదేశపు భౌతిక శాస్త్రవేత్త, భారత అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు ఆద్యుడు అయిన్స్మవిక్రమ్ సారాభాయ్ గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో 1919 ఆగస్టు 12న జన్మించాడు. అంబాలాల్ సారాబాయ్, సరళాదేవి అతని తల్లిదండ్రులు. ఎనిమిదిమంది సంతానంలో విక్రమ్ ఒకరని విక్రమ్ తండ్రి అంబాలాల్ అహ్మదాబాద్‌లో పేరు పొందిన పారిశ్రామికవేత్త యని.అహ్మదాబాద్‌లో కాలికో మిల్లుతో ప్రారంభించిన అంబాలాల్‌కు బీహారులో పంచదార కర్మాగారం, తూర్పు బెంగాల్లో రైల్వే లైను, టిబెట్ నుంచి ఎద్దుల మీద జూలు దిగుమతి చేసే వ్యాపారం, తూర్పు ఆఫ్రికాలో పత్తి వడికే కర్మాగారం, లండన్‌లో కార్యాలయం వంటి ఎన్నో సంస్థలు, వ్యాపారాలు ఉండేవనితెలిపారు. విక్రమ్ పుట్టేనాటికే అతని కుటుంబం అహ్మదాబాద్‌లోని అత్యంత సంపన్నులైన వర్తకులు ఉండే షాహిబాగ్ ప్రాంతంలో 21 ఎకరాల్లో విస్తరించిన "రిట్రీట్" అన్న బంగళాలో నివసించేవారని పేర్కొన్నారు. తన ఎనిమిది మంది పిల్లలను చదివించ డానికి విక్రం సారాభాయి తల్లి మాంటిస్సోరీ తరహాలో ఒక ప్రైవేటు పాఠశాలను ఏర్పాటు చేసింది. వీరి కుటుంబం స్వాతంత్ర్యోద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటూ ఉండటం మూలాన వారింటికి మహాత్మాగాంధీ, మోతీలాల్ నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, జవహర్‌లాల్ నెహ్రూ మొదలైన ఎంతో మంది ప్రముఖులు తరచూ వస్తూ ఉండేవారన్నారు. వీరు విక్రం సారాభాయ్ వ్యక్తిత్వాన్ని ఎంతగానో ప్రభావితం చేశారని పేర్కొన్నారు. అహమ్మదాబాదులోని గుజరాత్ కళాశాలలో మెట్రిక్ విద్యను పూర్తి చేసుకున్న విక్రమ్ సారాభాయ్ తరువాత పై చదువుల కోసం ఇంగ్లండులోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి వెళ్లారన్నారు. 1940వ సంవత్సరంలో అక్కడ నాచురల్ సైన్సెస్‌లో, ట్రిపోస్‌లో ఉత్తీర్ణులయ్యారన్నారు ఆ సమయంలో రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభం కావటంతో భారతదేశానికి తిరిగివచ్చిన విక్రమ్ సారాభాయ్ బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో సర్ సీ.వీ.రామన్ పర్యవేక్షణలో కాస్మిక్ కిరణాలపై పరిశోధన మొదలుపెట్టారని. తదనంతరం రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత 1945వ సంవత్సరంలో తిరిగి కేంబ్రిడ్జి యూనివర్సిటీకి వెళ్లి పీహెచ్‌డీ పట్టాను సాధించుకుని 1947లో తిరిగి భారత్ చేరుకున్నారన్నారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించినపుడు భారత భవిష్యత్ అవసరాలకు శాటిలైట్ల అవసరం గురించి ఎంతో విషయ సేకరణ చేయటమేగాకుండా, ఆ శాటిలైట్ యొక్క ఆవశ్యకతను అప్పటి ప్రధానమంత్రి అయిన జవహర్‌లాల్ నెహ్రూకు వివరించి, ఆయనను సారాభాయ్ ఒప్పించారన్నారు. ఆ తరువాత 1962లో భారత అణుశక్తి వ్యవస్థ పితామహు డయిన హోమీ బాబా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ సెంటర్‌ను ఆయన ఏర్పాటు చేశారని. తదనంతరం ఆయన ఆదర్శాలకు అనుగుణంగా ఇస్రో ఎన్నో విజయాలను సాధించి భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపచేసిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల కోసం ఉపగ్రహాలను రూపొందించటం విక్రమ్ సారాభాయ్ వ్యూహంలో ప్రధానమైనదిగా ఉండేదని. సాంకేతిక పరిజ్ఞాన ఉపయోగాన్ని సామాన్యులకు అందుబాటులోకి తీసుకొని రావాలని, అప్పుడే మన దేశంలోని ఎన్నో సమస్యలను పరిష్కరించవచ్చని సారాభాయ్ తోటి శాస్త్రవేత్తలను ప్రొత్సహించేవారన్నారు. "భారత అంతరిక్ష రంగ పితామహుడు"గా కీర్తి గడించిన సారాభాయ్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను 1962లో శాంతి స్వరూప్ భట్నగర్ అవార్డుతో, 1966లో పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించిందన్నారు. ఆయన 1971, డిసెంబరు 31వ తుదిశ్వాస విడిచారని పేర్కొంటూ ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు అప్పుడే భారత ఖ్యాతి మరింత పెరుగుతుందన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఏడుకొండలు రాజీనామా



**భట్టిప్రోలు పెన్ పవర్ ఆగస్టు 12:**

జాతీయ కాంగ్రెస్ పార్టీ భట్టిప్రోలు మండల అధ్యక్ష పదవికి మండలంలోని వేమవరం గ్రామానికి చెందిన నిజాంపట్నం ఏడుకొండలు. రాజీనామా సమర్పించారు.సోమవారం రాజీనామా సమర్పించిన ఏడుకొండలు భట్టిప్రోలు లోని విలేకరులతో మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామా ఇవ్వటం జరిగిందన్నారు. రాజీనామా లేఖను జిల్లా పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబుకు పంపించడం జరిగిందన్నారు.గత 15 సంవత్సరాలుగా పార్టీలో సహకరించిన వేమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడికొండ వెంకటేశ్వరరావు, మరియు కార్యకర్తలకుఏడుకొండలు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తు ఆహ్వానం

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 12**

మండల కేంద్రమైన రాచర్ల పంచాయతీ పరిధిలోని ఫారం గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల పాఠశాలలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ టీ మేరీ కుమారి తెలిపారు ఐదవ తరగతిలో ప్రవేశానికి ఈ దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు ఐదవ తరగతిలో ప్రవేశించే ఎస్సీ విద్యార్థినిలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఈనెల 14వ తేదీ లోపు మాత్రమే ఈ అవకాశం ఉందని ఆమె తెలిపారు మండలంలోని ఎస్సీ విద్యార్థినిలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు పూర్తి వివరాలకు పాఠశాల ప్రిన్సిపల్ సంప్రదించాలని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి





**వేమూరు(భట్టిప్రోలు) పెన్ పవర్ ఆగస్టు 12:**

అతివేగంగా లోడు వస్తున్న లారీ ఢీకొనటంతో స్కూటీపై పయనిస్తున్న ఇరువురిలో ఒక మహిళ మృతి చెందిన సంఘటన వేమూరు మండలం పెరవలి పాలెం గ్రామంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వేమూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెరవలిపాలెం గ్రామ శివారు మలుపులో లోడు లారీ ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీకొట్టిన ప్రమాదంలో స్కూటీ పై ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళల్లో ఒకరు అక్కడికక్కడే మృతిచెందారన్నారు. పెరవలి పాలెం గ్రామానికి చెందిన కూచిపూడి జ్యోతి కుమార్తె,శ్వేత తన తల్లిని చూసేందుకు చేబ్రోలు మండలం వేజండ్ల గ్రామం నుండి పెరవలి పాలెం గ్రామానికి వచ్చింది. తల్లిని చూసి తిరిగి వెళ్లేటప్పుడు తన స్కూటీపై తల్లి కూచిపూడి జ్యోతిని కూడా వేజెండ్లకు తీసుకువెళుతున్న సందర్భంలో పెరవలి పాలెం గ్రామ శివారు మలుపులో ఎదురుగా వస్తున్న లోడ్ లారీ స్కూటీని ఢీకొందన్నారు.దీంతో తల్లి జ్యోతి రోడ్డు పై పడిపోగా,జ్యోతి (39)మెదడుకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది.సంఘటనా స్థలానికి చేరుకున్న వేమూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.దీంతో మృతురాలి బంధువులు,కుటుంబ సభ్యులు మృతురాలికి న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్నట్టు తెలియ వచ్చింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేమూరు సర్కిల్ పరిధిలో ని పలువురు సిబ్బంది పెరవలిపాలెం చేరుకున్నట్లు పలువురు తెలిపారు.

# నివాళులర్పించిన కావలి శాసనసభ్యులు కావ్య



**కావలి పెన్ పవర్ ఆగస్టు 12**

కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సోమవారం కావలి పట్టణం బాపూజీ నగర్ కు చెందిన గువ్వల సురేష్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కావ్య బాపూజీ నగర్ లోని వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని దర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తటవర్తి రమేష్, మదన్ మోహన్ రెడ్డి, శ్రీహరి నాయుడు దేవరకొండశ్రీను, శ్రీను తదితరులు ఉన్నారు. కావలి పట్టణంలో ముసునూరు తెలుగుదేశం పార్టీ నాయకులు కండ్లకుంట మధు బాబు నాయుడు,రవి నాయుడు తల్లి రామమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముసునూరులోనే వారి నివాసానికి వెళ్లి ఆమె భౌతిక కాయని దర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీహరినాయుడు, లింగం మాలాద్రి బిట్రగుంట వెంకట్రావు, కిషోర్ రెడ్డి, మంద ప్రభాకర్, దేవరపల్లి శీను తదితరులు ఉన్నారు.



# కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను తనిఖీ చేసిన పలమనేరు జూనియర్ సివిల్ జడ్జి!





**పలమనేరు ఆగస్టు 12,(పెన్ పవర్)**

రాష్ట్రలీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు సోమవారం పలమనేరు జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి లికిత,నియోజకవర్గ పరిధిలోని బైరెడ్డిపల్లె, గంగవరం కస్తూరిభా గాంధీ(కె.జి.బి.వి) పాఠశాలలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పిల్లలకు వసతులు, ఆహార పదార్థాలు మరుగుదొడ్లు,వైద్య సదుపాయాలు, బట్టలు,శుభ్రత ఏవిధంగా ఉన్నాయి,విద్యార్థులకు అన్నివేళలా అన్ని వసతులు అందుతున్నాయా లేదా అని పరిశీలించారు తర్వాత వంట సరుకులు బియ్యము స్టాక్ రూమ్ నందు గల సరుకులను పరిశీలించారు. సెక్యూరిటీ విషయంలో పోలీస్ తనిఖీ జరుగుతుందా లేదా అని విచారించారు.

**బైరెడ్డిపల్లె పాఠశాల సిబ్బందిపై ఆగ్రహించిన జడ్జి**

బైరెడ్డిపల్లె పాఠశాలలో మౌలిక సదుపాయాల ను తనిఖీచేస్తూ.. విద్యార్థినులు తినే అన్నంలో ముక్కపురుగులు ఉండడంతో పాఠశాల సిబ్బందిపై జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతే కాకుండా విద్యార్థుల తరగతి గదిలో సిమెంట్ బస్తాలు ఉండడం, ఫ్యాన్ గాలికి దుమ్ము కొడుతున్న విషయముపై గట్టిగా హెచ్చరించారు.అంతే కాకుండా విద్యార్థులు నిద్రపోవడానికి ప్రత్యేక గది లేకుండా,తరగతి గదిలో డెస్క్ లు పక్కకు నెట్టి నిద్రిస్తున్న విషయం జడ్జి దృష్టికి వచ్చింది.దీంతో జడ్జి స్పందిస్తూ ఉన్నపళంగా సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. తదుపరి పిల్లలతో ఏవైనా ఇబ్బందులు ఉంటే చెప్పండి అని వివరంగా అడిగారు,పాఠశాల అధ్యాపకులను కూడా విచారించారు. ఇందులో న్యాయవాదులు ఎల్. భాస్కర్, ఆరిఫ్ పుల్ల ఖాన్, రంజిత్ మరియు పోలీసులు పాల్గొన్నారు. తదుపరి మాట్లాడుతూ హాస్టల్స్ అన్ని శుభ్రంగా ఉంచి అన్నివేళలా పరిశుభ్రతతో మెయింటెన్ చేయాలని, లేనియెడల చట్టరిత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**గంగవరం కె.జి.బి.వి పై సంతృప్తి**

గంగవరం కె.జి.బి.వి.పాఠశాల విద్యార్థులకు అన్ని సదుపాయాలు సరిగా ఉన్నాయని జడ్జ్ సంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డు నుండీ పాఠశాల వరకు గల దారిని నిర్మాణం చేసేందుకు మరియు కాంపౌండ్ నిర్మాణం త్వరలో ప్రారంభించడానికి జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారని పాఠశాల ఎస్.ఓ.రోహిణి తెలుపగా జడ్జి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.

# జొన్నలగడ్డ వారి దేవరకొలుపులలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి



**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 12:**

మండల కేంద్రమైన గుడ్లూరులో జరిగిన జొన్నలగడ్డ వారి దేవరకొలుపులు కార్యక్రమములో కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే చెన్నకేశవస్వామికి దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరికి జొన్నలగడ్డ వంశస్థులు మరియు స్థానిక టీడీపీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం వారు ఎమ్మెల్యేను చెన్నకేశవస్వామి విగ్రహాల వద్దకు తీసుకొని వెళ్లగా, ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ వంశస్థులు మరియు గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, పువ్వాడి వేణు, రావురి వేణు, పారా జనార్ధన్, కాపులూరి మాల్యాద్రి, తెలుగు యువత చెన్నారెడ్డి మహేష్ , యువనాయకులు పారా వైష్ణవ్ చౌదరి , జొన్నలగడ్డ రమణమ్మ, జొన్నలగడ్డ వెంకట్రావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# రమేష్ మరణం విద్యా రంగానికి తీరని లోటు



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్**
**బాపట్ల ఆగస్టు 12 :**

రమేష్ అకాల మరణం చాలా బాధాకరమని బాపట్ల జిల్లా యుటిఎఫ్ కోశాధికారి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం సింగపూర్ లో తమ పిల్లల వద్ద ఉంటున్న ఈయనకు గ్యాస్ ప్రాబ్లం వలన ఆకాల మరణం పొందారు. ఈ సందర్భంగా




మండల యూటీఎఫ్ ఉపాధ్యాయుల సంఘము తీవ్ర దృక్బాంతిని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా యుటిఎఫ్ నాయకులు సంతాపం తెలియజేశారు, ఈ సందర్భంగానాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల అభివృద్ధికి ఆయన కృషి గణనీయమన్నారు. సందర్భంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద యుటిఎఫ్ స్తూపం దగ్గర ఘన నివాళులు అర్పించారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

## పదిమందిని పట్టుకున్న పోలీసులు

## *55, 800 నగదు స్వాధీనం*



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 12**

పొదిలి పోలీసులు సోమవారం నాడు పదిమంది పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్నారు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు పొదిలి నగర పంచాయతీ పరిధిలోని రాజుపాలెం గ్రామంలో నీ పొలాల్లో పేకాట జరుగుతుందని తెలుసుకున్న పోలీసులు దాడి జరిపి, పదిమందిని అదుపులోకి తీసుకున్నారు అలాగే వారి వద్ద నుండి 55, ఎనిమిది వందల రూపాయల నగదు కూడా స్వాధీనపరుచుకున్నారు ఈ సంఘటనపై కేసు నమోదు చేశామని, నిందితులను స్థానిక కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ జి కోటయ్య తెలిపారు మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిపి నా, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడి నా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ కోటయ్య హెచ్చరించారు.

# ఆనంద్ కుమార్‌ను సత్కరించిన షాలెం రాజు



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 12:**

ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ కమిషనర్ పులపాక ఆనంద కుమార్ (ఐ ఆర్ ఎస్)ను గ్రేస్ ఫౌండేషన్ అధినేత,తెలుగుదేశం పార్టీ నాయకులు ఖై తేపల్లి షాలేంరాజు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖపట్నంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఆనంద్ కుమార్ ను ఆయన ఛాంబర్ లో షాలెం రాజు మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సత్కరించి,బొకేలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది మురళి, అత్తోట రమేష్ తదితరులు పాల్గొని ఆనందకుమార్ ను అభినందించారు.

# పశ్చాత్తాపాన్ని మించిన శిక్ష సమాజంలో మరొకటి ఏమీ ఉండదు...

## వి.సి.ప్రొఫెసర్ మూర్తి.. - ఏ.కే.యూ.లో ఘనంగా జరిగిన యాంటి ర్యాగింగ్ దినోత్సవ వేడుకలు...






**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, ఆగస్టు,12.**

పశ్చాత్తాపాన్ని మించిన శిక్ష నేటి సమాజంలో మరొకటి ఏమీ లేదని అందువల్ల ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపానికి గురి కాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగతమైన శ్రద్ధ కనబరచ వలసిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. జాతీయ యాంటీ ర్యాగింగ్ దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం ఏ.కే.యూ. సమావేశపు హాలులో జరిగిన కార్యక్రమంలో ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఏ.కే.యూ. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ వ్యవస్థల్లోనూ, విద్యా సంస్థలలోనూ వెలుగు చూడకుండా అనేక విషయాలు జరుగుతూనే ఉంటాయని, అయితే వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా నాకు తెలియదు అని చెప్పడం చట్ట ప్రకారం సరికాదన్నారు. యాంటి ర్యాగింగ్ కు సంభంధించిన మూడు చట్టాలు మహిళల చేతుల్లోనే ఉన్నాయని, పరిచయాల పేరుతో ఈ ర్యాగింగ్ అనేది కొంత మేరకు ఇంజనీరింగ్ కళాశాలలో ఉంటుందని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి నేటి సమాజంలో స్త్రీల వేషధారణపై కామెంట్ చేసినా, తరగతి గదిలో అమ్మాయిని ఉంచి గడియ వేసినా, మహిళల అనుమతి లేకుండా వారి ఫోటోలు తీసినా, ఫోన్ ద్వారా అనుచితమైన సందేశాలు పంపినా కూడా చట్ట రీత్యా శిక్షింప బడతారని ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ మనో విజ్ఞాన శాస్త్రవేత్తలు, మనో విజ్ఞాన వైద్యులు చెబుతున్న విషయాలను దృష్టిలో ఉంచుకొని మహిళల పట్ల, సున్నితమైన మనస్తత్వం కలిగిన బాలికల పట్ల ఎలాంటి అసభ్య ప్రవర్తన చేయరాదని, ఇటువంటి దురదృష్టకరమైన సంఘటనలు ఒక్కో పర్యాయం ఆత్మ హత్యలకు దారి తీస్తున్నాయని ప్రొఫెసర్ మూర్తి వివరించారు. ఒకప్పుడు సరదాగా జరిగే పరిచయ కార్యక్రమాలు, నేడు వికృత చేష్టలకు నిలయంగా మారడం వల్ల బాలికలు,మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఏ.కే.యూ. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు అన్నారు. యూ.జి.సి.సూచనల మేరకు జాతీయ యాంటీ ర్యాగింగ్ వారోత్సవాలలో భాగంగా ఏ.కే.యూ.లో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ర్యాగింగ్ పై 1997 లోనే తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం నిషేధాన్ని విధించడం జరిగిందని అన్నారు. విద్యా సంస్థల్లో ఒకప్పుడు సీనియర్లు, జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేసే వారని అదికాస్తా నేడు వికృత రూపం దాల్చి ప్రాణాంతకంగా మారిందని అన్నారు. ర్యాగింగ్ లేని విశ్వ విద్యాలయంగా ఆంధ్ర కేసరి యూనివర్శిటీని నేటి సమాజంలో నిలిపేందుకు ఏ.కే. యూ.లో పనిచేసే ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో బాధ్యతాయుతంగా పని చేయాలని ప్రొఫెసర్ హరిబాబు ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు. ఒంగోలు వన్ టౌన్ సి.ఐ. వై.నాగ రాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో ర్యాగింగ్ అనేది విద్యార్థుల ఆత్మహత్యలకు దారి తీస్తుండటం బాధాకరమని అన్నారు. ఇటువంటి ర్యాగింగ్ భూతాన్ని మొగ్గ దశలోనే త్రుంచి వేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తమకు కూడా సహకరించాలని కోరారు.ఇటీవల కాలంలో ర్యాగింగ్ తో బాటు కళాశాలల్లో డ్రగ్స్ వినియోగం కూడా అక్కడక్కడా జరుగుతోందని, ఈ విషయాలను ఆయా కళాశాలలకు చెందిన ప్రధానాచార్యులు తమ దృష్టికి తీసుకొని వచ్చినట్లయితే, విద్యార్థులు చెడు ప్రవర్తనకు లోను కాకుండా ఉండేందుకు కౌన్సెలింగ్ ఇస్తామని వివరించారు.ఈ సమావేశానికి ముందుగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.నిర్మలా మణి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు లతో బాటు అతిథులను సభావేదిక పైకి లాంఛనంగా ఆహ్వానించారు. వి.సి, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్,.సి. ఐ.తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వి.సి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరి బాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్, సి.ఐ. వై. నాగరాజు తదితరులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఏ.కే.యూ. ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశంలో డి.ఓ.ఏ. డాక్టర్ జి. సోమ శేఖర, సిడిసి డీన్ డాక్టర్ డి. వెంకటేశ్వర రెడ్డి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ అంచుల.భారతీ దేవి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ. దేవి వరప్రసాద్, సహాయ ఆచార్యులు డాక్టర్ అమృత వల్లి, డాక్టర్ హాసన్, డాక్టర్ ఆర్.శ్రీనివాస్, డాక్టర్ పి.వెంకటరావు, పలువురు అతిథి అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలలో బి.ఆర్.కె. హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**వేటపాలెం, ఆగస్టు 12,పెన్ పవర్**

యలమంచిలి ఫౌండేష న్ ఆధ్వర్యంలో, చీరాల వి.ఆర్. ఎస్. అండ్ వై.ఆర్.యన్. కళా శాల సౌజన్యంతో, స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొ ని, నిర్వహించిన మండల స్థా యి క్విజ్, వక్తృత్వ, వ్యాసరచ న తదితర పోటీలలో, కొత్తపేట బి.ఆర్.కె హైస్కూల్ విద్యార్థు లు విశేష ప్రతిభ కనబరిచి, ప్రశంసలను అందుకున్నారు. ఆగస్టు 9వ తేదీన వేటపాలెం బాలికోన్నత పాఠశాలలో నిర్వ హించిన, మండల స్థాయి క్విజ్, వక్తృత్వ పోటీ పరీక్షలలో సీని యర్స్, జూనియర్స్ విభాగాల రెండింటిలో, బి.ఆర్.కె. హైస్కూ ల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. వక్తృత్వ పోటీలలో, సీనియర్స్ విభాగంలో 9వ తర గతి విద్యార్థిని యం.సహస్ర, జూనియర్స్ విభాగంలో 7వ తరగతి విద్యార్థి జి.వెంకట అక్ష య్ ప్రథమస్థానాన్ని కైవసం చే సుకున్నారు. క్విజ్ పోటీలలో, సీనియర్స్ విభాగంలో పదవ తరగతి విద్యార్థులు వి. రవి చ రణ్ శ్రీనివాస్, వై. సుశాంక్ శ్రీ విష్ణు, 9వ తరగతి విద్యార్థిని కె.సాయి శ్రీ చరిత ల టీమ్, జూనియర్స్ విభాగంలో 7వ తరగతి విద్యార్థి ఎస్. పార్థసా రథి, 6వ తరగతి విద్యార్థిని బి.వెంకట లక్ష్మీ ప్రణవి, 8వ తరగతి విద్యార్థి టి. ధీరజ్ ల టీమ్ ప్రథమ స్థానంలో నిలిచా యి. వ్యాస రచన పోటీలలో సీనియర్స్ విభాగం లో, 9వ తరగతి విద్యార్థిని ఎ.సాయి సాహితి, తృతీయ స్థానం పొం దారు. ఈ సందర్భంగా హైస్కూ ల్లో జరిగిన అభినందన కార్యక్ర మంలో,ప్రతిభ చూపిన విద్యార్థి నీ, విద్యార్థులను, హైస్కూల్ ప్రిన్సిపాల్, సెక్రటరీ అండ్ కర స్పాండెంట్ బి.రాధాకృష్ణ అభి నందించారు. కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయ, ఉపాధ్యా యేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అనుములపల్లె సర్పంచ్ సిరిగిరి’కుటుంబాన్ని

# పరామర్శించిన ‘అన్నా’



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 12**

విధులు నిర్వర్తిస్తూ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా అసువులు బాసిన ఏ ఆర్ కానిస్టేబుల్ సిరిగిరి రవికుమార్ కుటుంబ సభ్యులను గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు సోమవారం రాచర్ల మండలం అనుములపల్లె గ్రామంలో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రవికుమార్ సతీమణి,పిల్లలను ఓదార్చారు. రవికుమార్ సోదరుడు అనుములపల్లె సర్పంచ్ రమేశ్ ను కూడా పరామర్శించి,ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# గిద్దలూరు డివైన్ పాస్టర్స్ అసోసియేషన్ జి.డి.పిఏ. నూతన కార్యవర్గం ఎన్నిక



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 12**

పాస్టర్స్ సంక్షేమ నిమిత్తం ఏర్పాటు చేయబడిన గిద్దలూరు డివైన్ పాస్టర్స్ అసోసియేషన్ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను సామాజిక కార్య క్రమములను చేసి అందరి మన్ననలు పొందినదని డివైన్ పాస్టర్స్ అసోసియేషన్ పేర్కొంది సోమవారం ఏసుప్రభు నామ ధ్యాన మందిరం రాచర్ల లో అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశము జరిగింది . గౌరవ సలహాదారుడు డాక్టర్ పి జకరయ్య బాబు అధ్యక్షతన నూతన కార్యవర్గము ఎన్నుకోబడింది .అధ్యక్షులుగా బిషప్ రెవ. డాక్టర్ పి . ఎ పఫ్రా రావు ఉపాధ్యక్షులుగా పాల్ కిషోర్ , మేరుగా మోషే సెక్రటరీగా ఆరెం ఏసు రత్నం, జాయింట్ సెక్రటరీగా పి .సామెల్ ట్రెజరర్ గా చిట్టెం ప్రకాశం ,ఈసీ మెంబర్స్ గా దేవా , భాస్కర్ బాలస్వామి గార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు . భవిష్యత్ లోదైవ సేవకులు ‘ సంఘముల సంక్షేమం కోసం పాటుపడగలమని తీర్మానం చేశారు. ఇంకా గిద్దలూరు ‘ పరిసర ప్రాంతాల్లో ఉన్న దైవ సేవకులు జీడిపిఏ లో సభ్యులుగా చేరాయాలని ఆహ్వానం కోరారు.

# ఘనంగా గ్రంథాలయ శాస్త్ర పితామహులు రంగనాథన్ 132వ జయంతి వేడుకలు




**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 12:**

స్థానిక శాఖా గ్రంథాలయం, గుడ్లూరు నందు గ్రంథాలయ శాస్త్ర పితామహులు డా. యస్ ఆర్ రంగనాథన్ 132వ జయంతి వేడుకలను గ్రంధపాలకులు ఎల్. ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. గ్రంధపాలకులు ఎల్.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రంగనాథన్ గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధికి చేసిన సేవలను, దేశంలోనే ఉత్తమ గ్రంథపాలకులుగా అందించిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. ఆయన జయంతిని గ్రంథపాలకుల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రంథాలయంలో ఎస్.ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు పాల్గొని తమకి ఇష్టమైన కథలు పుస్తకాలను చూసి ఆనందించటం జరిగినదన్నారు. అదేవిధంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులతో హర్ ఘర్ తిరంగా ర్యాలీని కూడా నిర్వహించడం జరిగిందని గ్రంధపాలకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొని జయప్రదం చేశారు.



# ప్రమాదంలో జీవవైవిధ్యం

డీఈవో జి.వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కో-ఆర్డి నేటర్ పవని భాను చంద్ర మూర్తి

విద్యార్థులలో అవగాహన పెంచేందుకే జీవ వైవిధ్య సంర క్షణపై పోటీలు








**చీరాల/బాపట్ల, ఆగస్టు 12, పెన్ పవర్**

ఏపీ బయోడైవర్సి టీ బోర్డు,గుంటూరు వారి ఆదే శాల మేరకు, బాపట్ల జిల్లా వి ద్యా శాఖ ఆధ్వర్యంలో, విద్యా ర్థులలో అవగాహన పెంచేందు కే, 'జీవ వైవిధ్యం సంరక్షణ- యువత పాత్ర' అంశంపై, వి ద్యార్థులకు జిల్లా స్థాయి పోటీ లు నిర్వహించినట్లు, డీఈవో జి.వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అ ధికారి మహమ్మద్ సాదిక్, నేష నల్ గ్రీన్ కోర్ జిల్లా కో-ఆర్డినేట ర్ పవని భానుచంద్రమూర్తి లు తెలిపారు. ఎనిమిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు, బాపట్ల సరస్వ తి మెమోరియల్ ప్రభుత్వ ఉన్న త పాఠ శాలలో, వక్తృత్వ, వ్యా స రచన, క్విజ్ తదితర పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. పం టలలో వైవిధ్యత ఉంటే, భూ ములు బాగుంటాయన్నారు. జీ వ సమాజంలో, జీవుల మధ్య ఉన్న విభిన్నతను, జీవవైవిధ్యం అంటామని, జీవుల సంఖ్య, భి న్నత్వం, మార్పు చెందే తత్వా లన్నీ జీవవైవిధ్యానికి సంబం ధించినవేనన్నారు. జీవ వైవి ధ్యం ప్రధానంగా జన్యుపరమై న, జాతిపరమైన, ఆవరణ వ్య వస్థల జీవ వైవిధ్యంగా ఉంటుం దని అన్నారు. ప్రకృతిలో సహ జంగా, కాలానుగుణంగా వచ్చి న మార్పులవలన, కొన్ని జాతు లు అదృశ్యమై, మరి కొన్ని కొత్త జాతులు ఆవిర్భవిస్తాయన్నా రు. ప్రస్తుతం ప్రకృతిలో వస్తున్న మార్పులను తట్టుకోలేక, ఎన్నో జీవజాతులు అంతరించిపోతు న్నాయని, దీనికి ప్రధాన కారకు డు మానవుడేనన్నారు. మాన వుడు జరిపే ప్రకృతి ప్రతికూల చేష్టలవలన, ఏటా కొన్ని వంద లజాతులు అంతరించి పోతు న్నాయని, ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా భౌగోళిక, జీవావరణమార్పుల వలన, ఇప్పటివరకు ఐదుసార్లు, జీవ వైవిధ్యం చాలావరకు అంతరిం చిపోయిందని,మళ్లీ పరిణామం చెందుతూ వచ్చిందని, ఇదం తా అనేక లక్షలఏళ్ల కాలంలో జరిగిందన్నారు.దాదాపు 350 సంవత్సరాల క్రితం, ఐరోపా ఖండంలో మొదలైన పారిశ్రామి క విప్లవం ప్రపంచమంతా వ్యా పించి, ప్రజల జీవన ప్రమాణా లు మెరుగుపడి, తద్వారా మా నవ జనాభా 18రెట్లు పెరిగింద ని, సాంకేతిక పరిజ్ఞానంతో సగ టు జీవనప్రమాణాలు మెరుగు పడి, మానవుడు అవసరాలు విపరీతంగా పెరిగాయని, పెరిగి న ఆ అవసరాల నిమిత్తం,సహ జ వనరులు మట్టి, నీరు, గాలి, జంతు, వృక్షజాతులను, అస్థిర మైన పద్ధతిలో వినియోగించు కుని పర్యావరణాన్ని, జీవ వైవి ధ్యాన్ని నాశనం చేసుకుంటు న్నారని ఆందోళన వ్యక్తం చేశా రు. ఈ 'మానవ చర్య' అణు యుద్ధం కన్నా తీవ్రమైనదని, ఒక జాతి నశిస్తే మనిషి దాన్ని తిరిగి సృష్టించలేడని, జీవ వై విధ్యం దెబ్బతింటే పర్యావర ణానికే, ముప్పు ఏర్పడుతుంద ని, భూమిపై ఆహారపంటలు, ఫలాలు, ఔషధాలుఇచ్చే 90శా తం, మొక్కలకు కీటకాలు, పక్షు లు, పరాగ సంపర్క సహకారా లుగా ఉంటాయన్నారు. మొక్క లు నశిస్తే, వాటిమీద ఆధారప డిన జంతువులు నశిస్తాయని, పక్షులు నశిస్తే మొక్కలు పెరగ డం, పంటలు పండటం ఆగిపో తుందన్నారు. అంతిమంగా ఏ జీవికైనా, ఆహారోత్పత్తి దెబ్బతి ని, మనుషుల మనుగడకే, ముప్పు వాటిల్లుతుందన్నారు. మనుగడకు కీలకమైన జీవవై విధ్యానికి, పొంచి ఉన్న ప్రమా దాలగురించి, ఒకసారి సమీక్షిం చుకోవాలన్నారు. రిసోర్స్ పర్స న్ సికిందర్ మీర్జాన్ సమన్వ యం చేయగా, అనిల్ కుమార్, కె సుమతి, కె.వి. శ్రీనివాసరావు, తదితరులు జడ్జిలు గా వ్యవహ రించారు.

**పోటీలలో విజేతలు వీరే**

క్విజ్ పోటీలలో జడ్పీ హైస్కూ ల్, కొండమంజులూరు, జె.పం గులూరు మండలం ప్రథమ స్థా నంలో నిలవగా, చీరాల మండ లం ఈపూరు పాలెం బాలికోన్న త పాఠశాల ద్వితీయ స్థానం,

మూడవ స్థానంలో మునిసిప ల్ హైస్కూల్,బాపట్ల నిలిచింది. ఉపన్యాస పోటీలలో కొండ మంజులూరు జడ్పీ హైస్కూల్ కి చెందిన వై.సంధ్యా రాణి, జ డ్పీ హైస్కూల్ చక్రాయపాలెం, అద్దంకి మండలం కి చెందిన ఏ.అమృత, జడ్పీ హైస్కూల్, బాలురు ఈపూరు పాలెం కి చెందిన పి.శశాంక్, వరుసగా ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచారు.వ్యాసరచ న పోటీల్లో ఖాజీపాలెం జడ్పీ హైస్కూల్ కు చెందిన ఎస్కే సు హానా, చీరాల మండలం ఈపూ రుపాలెం బాలికోన్నత పాఠశాల కు చెందిన పి.సత్య వర్షిణి, ప్ర భుత్వ బాలికల ఉన్నత పాఠశా ల బాపట్ల కు చెందిన బి.జ్ఞాన తేజశ్రీలు వరుసగా మూడు స్థానాలలో గెలుపొందారు.

## పేకాట శిబిరాలపై పోలీసుల దాడి

ఎస్సై సైదు బాబు



**పెన్ పవర్ పామూరు ఆగస్టు 12**

మండలంలోని నుచ్చుపొద గ్రామ శివారు లో నిర్వహిస్తున్న ఓ పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఎస్సై సైదుబాబు తెలిపిన వివరాలు ప్రకారం నుచ్చుపోద శివారులోని నిర్వహిస్తున్నా ఓ పేకాట శిబిరంపై పోలీసులు దాడి ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు . వారి వద్ద నుండి 12,880 నగదును మరియు ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సైదులు బాబు మాట్లాడుతూ ఎవరైనా కోడి పందెములు, పేకాట వంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## టీడీపీ చీరాల నియోజకవర్గ అధికార ప్రతినిధిగా మద్దులూరి మహేంద్ర నాథ్



**చీరాల, ఆగస్టు 12,పెన్ పవర్**

తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ అధికార ప్రతినిధిగా, మద్దులూరి మహేం ద్ర నాథ్ ని నియమిస్తున్నట్లు, చీ రాలనియోజకవర్గ శాసనసభ్యు లు మద్దులూరి మాలకొండయ్య ప్రకటించారు. నేటి నుండి చీరా ల నియోజకవర్గ స్థాయి, తెలు గుదేశంపార్టీ కార్యక్రమాలునిర్వర్తించుచూ, పార్టీ అభివృద్ధికి దో హదపడవలసిందిగా,ఎమ్మెల్యే కొండయ్య విజ్ఞప్తి చేశారు. తెలు గుదేశంపార్టీ చీరాల నియోజక వర్గ అధికార ప్రతినిధిగా నియ మితులైన మహేంద్ర నాథ్ కు, చీరాల నియోజకవర్గ వ్యాప్తం గా ఉన్న తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## గంజాయి సైబర్ నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు





**బాపట్ల పెన్ పవర్ ఆగస్టు 12**

గంజాయి,మట్కా, గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదనీ బాపట్ల పట్టణ సీఐ అహ్మద్ జాని అన్నారు. విద్యార్థులు గంజాయి జోలికి వెళ్లి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దనీ సూచించారు. బహిరంగ మద్యపానం పై ప్రత్యేక ద్రుష్టిసారిస్తాం అన్నారు.పట్టణంలో ఎప్పటికప్పుడు పోలీసుల నిఘా ఉంటుందన్నారు. కళాశాలల వద్ద ఆకతాయిలపై ప్రత్యేక ద్రుష్టి పెట్టామని పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 12**

భట్టిప్రోలు విద్యుత్ ఉప కేంద్రం పరిధిలోని వెల్లటూరు ఫీడర్ కింద మంగళవారం మరమ్మత్తుల కారణంగా విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఇన్ చార్జి ఏ ఈ పి. ఏడుకొండలు తెలిపారు.సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫీడర్ పరిధిలోని వెల్లటూరు గ్రామంలో మాత్రమే ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేయడం జరుగుతుందన్నారు. అలాగే పెదపులివర్రు విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలోనీ పెసర్లంక ఫీడర్ కింద పెసర్లంక,పెదలంక గ్రామాలలో కూడా ఉదయం గం 7ల నుండి మధ్యాహ్నం గం 2 ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు వినియోగదారులు,గ్రామాల ప్రజలు,విద్యుత్ సిబ్బందికి సహకరించాలనిఆయన కోరారు.



## కార్తీక్ కు డాక్టరేట్ ప్రధానం


-ప్రజలు,అభిమానుల నుంచి ప్రశంసల వెల్లువ.

**వేమూరు (భట్టిప్రోలు),పెన్ పవర్ ఆగస్టు 12:**




వేమూరు మండలం కోడిపర్రు గ్రామానికి చెందిన కార్తీక్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నందూరి కార్తీక్ గౌరవప్రదమైన డాక్టరేట్ అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ ఆర్టిసి క్రాస్ రోడ్డు లో గల సిటీ కల్చరల్ సెంటర్ లో మనం ఫౌండేషన్ ప్రొద్దుటూరు వారు ఏర్పాటు చేసిన 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా కార్తీక్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను గురించి కార్తీక్ కు గౌరవప్రదమైన డాక్టరేట్ ను డా.లయన్ బాబు, మిరియం జాతీయ చైర్మన్ గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ మిషన్ మోడీ రాష్ట్రీయ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, డాక్టర్ అంబటి కృష్ణ మూర్తి నేషనల్ ప్రెసిడెంట్ ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్,బూర్గుల మధుసూదన్ మాజీ న్యాయమూర్తి మల్కాజిగిరి,ప్రొఫెసర్ ఎన్ కనకరత్నం కుప్పం,ఎన్.వి రఘువీర్ ప్రతాప్ ఫారెస్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,డాక్టర్ మూసా అలీ ఖాన్,నటుడు నిర్మాత సామాజిక కార్యకర్త,డా.ఎం ఆర్ చౌదరి,వడ్లపట్ల సినిమా నిర్మాత నటుడు మా అస్సే సభ్యుడు డా. కటకం భాస్కర్ గుప్తా అమీర్‌పేట్ అంతర్జాతీయ వైశ్య సమాఖ్య తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కమిటీ కో-చైర్మన్ గాచీర హనుమాన్ దేవాలయం ట్రస్ట్ సభ్యులు,జె ఎస్ ఎస్ బ్రహ్మానందాచారి,జె కె ఆర్ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్,రాధిక అడ్వకెట్ ల చేతులమీదుగా అందించారు.ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ 78వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నేను చేస్తున్న సేవా కార్యక్రమాలను గురించి మనం ఫౌండేషన్ వారు డాక్టరేట్ ఇవ్వడం జరిగిందని,డాక్టరేట్ ప్రదానం చేసిన మనం ఫౌండేషన్ కె చక్రవర్తి కి ప్రముఖులకు,కార్తీక్ ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ కళ,సేవా రంగాల వారు పాల్గొన్నారు.

## బిగుసుకుంటున్న బెల్ట్ షాపులు



**ఉదయగిరి, పెన్ పవర్. ఆగష్టు 12**

బెల్టు షాపులపై ఉచ్చుబిగుస్తుంది. మద్యం షాపులకు అనుబంధంగా అనధికారికంగా నిర్వహిస్తున్న ఈ బెల్ట్ షాప్ ల నిర్మూలన దిశగా వరికుంటపాడు పోలీసు శాఖ కసరత్తు చేస్తుంది. గ్రామాలలో బెల్ట్ షాపులు నిషేధించాలని సోమవారం బీజేపీ నాయకులు, మహిళలు వరికుంటపాడు పోలీస్ స్టేషన్కు లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు బెల్ట్ షాపులు నిర్వహించినట్టు అనుమానం ఉన్న వారి హోటల్ , కిరాణా షాపు, టిఫిన్ సెంటర్లో తనిఖీలు చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.

## సమన్వయంతోనే గ్రామ అభివృద్ధి



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 12:**

ప్రజా ప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషి,సమన్వయం తోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి అన్నారు. సోమవారం భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలు నందు మండల పరిధిలోని సర్పంచ్ లకు,కార్యదర్శులకు 2024-25 రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ముందుగా మహాత్మా గాంధీజీ, డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సభలో పారిశుద్ధ్య పనులు, సంపద కేంద్రాల నిర్వహణ, గ్రామపంచాయతీ అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలను రూపొందించడం, గ్రామ ప్రజలకు స్వచ్ఛ తాగునీటి సరఫరా వంటి వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్లు ఏ.చిన వెంకటేష్ బాబు, వక్కలగడ్డ సురేష్ శిక్షణను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరువీదుల ఉదయభాస్కరి, ఎంపీడీవో(ఎఫ్ఏసి) మరియు ఈవోపీఆర్డి టి.ఊహారాణి,ఏ ఓ సిహెచ్.జలజ,అన్ని గ్రామాల సర్పంచులు, అందరు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలను పరిష్కరించాలి...

జడ్పీటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర




**ఉదయగిరి,పెన్ పవర్ ఆగస్టు 12**

వరికుంటపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకట కృష్ణ కుమారి ఆధ్వర్యంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శి లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీటిసి సభ్యులు రావిళ్ళ నాగేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని జడ్పీటీసీ కోరారు. ఈ శిక్షణా తరగతులు మూడు రోజుల పాటు జరుతున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, వీధి లైట్లు, పారిశుధ్యం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ముందుగా గాంధీజీ, అంబేద్కర్ చిత్ర పటాలకు నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఎస్పై పై చర్యలు తీసుకోవాలి




**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 12**

నాగులప్పలపాడు ఎస్పై పై వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు విజయేంద్ర బహుజన్ కుల నిర్మూలన పోరాట సమితి అధ్యక్షులు డాక్టర్ చార్వాక ఫిర్యాదు చేశారు.గత శనివారం నాగులుప్పలపాడు మండలం కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు లెక్చరర్ నరేంద్ర ఏడుకొండలు ఆయన భార్య వచ్చారని అక్కడ డ్యూటీ లో ఉన్న ఏఎస్ఐ సుబ్బారెడ్డి ఏడుకొండలును అసభ్యంగా మాట్లాడిరని కారు పక్కకు పెట్టమని దౌర్జన్యం చేశారన్నారు..పక్కనే ఉన్న నాగులుప్పలపాడు మండల ఎస్పై ఎస్సీ కులమునకు చెందినవాడని కూడా మర్చిపోయి దౌర్జన్యంగా కాలేజీ ప్రిన్సిపాల్ అని కూడా చూడకుండా దౌర్జన్యం చేశారు.ఈ విషయం తెలుసుకున్న ఎస్సీ కమిషన్ చైర్మన్ స్థలానికి వెళ్ళాడు.ఆయన మాట కూడా లెక్క పెట్టలేదని అందుకు ఎస్ఐ,ఏఎస్ఐ పై సోమవారం విజయవాడలోని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ను కలిసి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో వాసుమల్లి నాగార్జున, ఇస్తర్ల శంకర్ బహుజన్, తదితరులు పాల్గొని చైర్మన్ గారితో చర్చించారు.

# ప్రతిపక్ష హోదా అడుక్కునే స్థితి వచ్చినా బుద్ధి మారకుంటే ఎలా జగన్...? :మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 12**

ఒకప్పుడు చేతుల్లో అధికారం ఉంది కదా అని ప్రతిపక్షమే లేకుండా చేద్దామని విర్రవీగిన వైకాపాని ప్రజలు నేడు అదే ప్రతిపక్ష నేత హోదా కోసం అడుక్కునే దుస్థితికి పడేసిన మాజీ సీఎం జగన్‌రెడ్డి కి బుద్ధిమారకుంటే ఎలా అని చురకలు వేశారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి. ఎంతసేపు సోషల్ మీడియాలో ఫేక్‌పోస్టులు, కల్లబొల్లి మాటలతో సెంటిమెం ట్ డ్రామాలు తప్ప వాస్తవంలోకి రాకపోతే ఎలా ప్రశ్నించారాయన. అయిదేళ్ల తన పాలనలో రైతుల పంటల బీమా ప్రీమియంను బకాయిలు పెట్టి వాటిని కొత్తప్రభుత్వం చెల్లించలేదని దొంగ ఏడుపులు ఏడ్వవడం ఆయనకే చెల్లిందని ఎద్దేవా చేశారు ప్రత్తిపాటి. అదే క్రమంలో ఇప్పుడు ఇసుక, గ్రావెల్, గ్రానైట్, రేషన్ బియ్యం అంటూ అయిదేళ్ల వైకాపా హయాంలో జరిగిన దారుణా లన్నింటికీ కూటమి నేతలకు ఆపాదించాలని, ఆ బురద వారిపై జల్లాలని విఫలయత్నం చేస్తున్నా రని మండిపడ్డారాయన. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో జగన్ రెడ్డి ఇలా ఇంకా ఎన్ని అబద్ధాలు చెబుతారు? ఎంతకాలం లేనిపోని మాటలతో ప్రజల్ని మభ్య పెట్టాలని చూస్తారు? అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి లాంటి అరాచకవాది, ముఖ్యమంత్రి చంద్రబా బు వంటి సంక్షేమసారథి, అభివృద్ధి దార్శనికుడికి మధ్య తేడాను ప్రజలంతా గమనిస్తున్నారని గుర్తుంచుకోవాలన్నారు ప్రత్తిపాటి. రాష్ట్రంలో 84వేల మందికి పైగా ధాన్యం రైతులకు జగన్ బకాయి పెట్టి పోయిన బకాయిలను కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఒక్కొక్కటిగా చెల్లిస్తుండడం అందుకు నిదర్శనం కాదా అని నిలదీశారు. అయిన కాంట్రాక్టర్లకు బిల్లుల రూపంలో దోచిపెట్టడా నికి జగన్ ధాన్యం బకాయిలు రూ. 1674.47కోట్లు పెట్టి పోతే మానవతా దృక్పథంతో చంద్రబా బు ఆ సమస్యను పరిష్కరిస్తున్నారన్నారు. ఆ మొత్తం బకాయిల్లో గత నెల్లో రూ. 1000 కోట్లు చెల్లించిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు మిగిలిన రూ. 670 కోట్లు చెల్లించింది. అంతేకాకుండా ఇకపై ధాన్యం అమ్మిన 48 గంటల్లో రైతు ఖాతాలకు నిధులు జమయ్యే చర్యలు తీసుకుంటున్నా రు. వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా రైతులందరికీ 90శాతం సబ్సిడీతో టార్ఫలిన్లు ఇవ్వాల ని నిర్ణయం తీసుకున్నారు. అతిత్వరలోనే రాష్ట్రంలోని కౌలు రైతులు అందరికీ గుర్తింపుకార్డులు అందించనున్నామని తెలిపారు ప్రత్తిపాటి. కళ్లముందే ఇవన్నీ జరుగుతున్నా కూటమి ప్రభుత్వం పై ఇంకా అవాకులు చవాకులు పేలితే ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వైకాపాకు మిగిలిన 11మంది ఎమ్మెల్యేలైనా జాగ్రత్తగా కాపాడుకుని, ప్రజలకు ఇకనైనా దగ్గరయ్యే తీరు మార్చుకోవాలని, బెంగళూరు ప్యాలెసుల్లో కాక ప్రజల మధ్య ఉండేందుకు ప్రయత్నించాలీ అని హితవు పలికారు ప్రత్తిపాటి పుల్లారావు.

# డిసిజి వ్యాక్సిన్ పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

## సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ

**హుకుంపేట,పెన్ పవర్, ఆగస్టు 12**

బిసిజి( బాసిల్లాస్ కాల్మెట్ గ్వేరిన్) వాక్సిన్ పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని హుకుంపేట సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ తెలిపారు. సోమ వారం హుకుంపేట పంచాయతీలో డిసిజీ వ్యాక్సిన్ వేయటం జరిగింది. బీసీజీ వ్యాక్సిన్ ముందుగా వేసుకోవటం వలన టిబి( క్షయ) వ్యాధి రాకుండా కాపాడుతుందని, ఈ వ్యాక్సిన్ 18 సంవత్సరాలు పైబడిన వాళ్ళు వేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. 2020 నుండి ఎవరు అయితే టీబి బారిన పడి ఉంటారో అలాంటి వాళ్ళు మరియు టీబి వచ్చిన వాళ్లతో పాటు వాళ్ళ కుటుంబ సభ్యులు, అలాగే 60 సంవత్సరాలు పైబడిన వాళ్లు ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని సర్పంచ్ పూర్ణిమ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కనక, సిహెచ్ డబ్ల్యూ ఓ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.







# పేటలో అక్రమ వెంచర్లు..

# అడ్డగోలు అమ్మకాలు...

## పుట్టగొడుగుల్లా అనుమతిలేని వెంచర్లు.. వ్యవసాయ భూముల్లో ప్లాట్లు అనుమతుల్లేకుండా అభివృద్ధి పనులు చర్యలు తప్పవంటున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 12**

ఎవరైనా ప్రజలకు ఇబ్బందులు కలగకూడదన్న సదుద్దేశంతో ముందుకు వెళుతుంటే.. అక్రమార్జన పరులు వెనుక్కు లాగే ప్రయత్నం చేస్తున్నారు. వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతూ ప్రజాయోగకరమైన పనులను కొనసాగకుండా అడ్డుకుంటున్నారు. గత ప్రభుత్వ హాయంలో కొనసాగిన తమ అక్రమ వ్యాపారాలకు గండి పడుతుందన్న కోపంతో రగలి పోతున్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారాలు దొంగే దొంగ దొంగ అని అరిచి నట్లు వ్యవహరిస్తున్నారు. తప్పుడు ప్రచారాలకు తెరలేపుతున్నారు. తమను ఎవరు ప్రశ్నించరాదని, తమ అక్రమ వ్యవహారాలకు అడ్డు రాకూడదన్న విధంగా ప్రవర్తిస్తున్నారు.

**అసలు కథ ఏమిటంటే...**

అంతా వారి ఇష్టారాజ్యం.. అనుమతి ఉండదు, కన్వర్షన్ చేయరు.. ఏకంగా అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములను కూడా వెంచర్లుగా మార్చేసి అమ్మేసారు.. దొంగలు దొంగలు కలసి ఊర్లు పంచుకున్నట్లు గత ప్రభుత్వ హయాంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టానుసారం వెంచర్లు వేసి ప్రజలకు అంటగట్టారు. అప్పట్లో రియల్ ఎస్టేట్ అక్రమ వ్యాపారం జోరుగా సాగాయి. అధికార యంత్రాంగం మూమూళ్ల మత్తులో జోగింది.ప్రభుత్వ నిబంధలు, అనుమతులు లేకుండానే ధనార్జనే ధ్యేయంగా వ్యవహరించారు. కొన్నిచోట్ల వ్యవసాయ భూమిలో రాళ్లు పాతి



ప్లాట్లు వేసి అమ్ముకున్నారు.. మరికొన్నిచోట్ల అసలు ప్లాట్లు కూడా వేయకుండానే కాగితాల్లో చూపించి విక్రయించారు.

**వ్యవసాయ భూమిలో రాళ్లు వేసి ప్లాట్లు ...**

వ్యవసాయ భూమిలో రాళ్లు వేసి ప్లాట్లు కేటాయించి అమ్మకాలు చేస్తుండగా మరి కొన్నిచోట్ల అసలు ప్లాట్లు కూడా వేయకుండానే అమ్మేస్తున్నారు. . నిజానికి నిబంధనల ప్రకారం లేఅవుట్లు వేసి విక్రయిస్తే ఇటు ప్రభుత్వానికి భారీగా ఆదాయం, భవిష్యత్‌లో మౌలిక సదుపాయాల కల్పన ఖర్చు మిగలడంతో పాటు కొనుగోలు చేసిన వారికి నిర్మాణాల సమయంలో భారం లేకుండా పోతుంది. అయితే అనుమతులు లేని వెంచర్లలో స్థలం కొన్నవారు నిర్మాణాలు చేసేటప్పుడు 14శాతం అదనంగా ఫీజు చెల్లిస్తేనే అనుమతులు ఇస్తారు. ఒక్కో చోట ఈ మొత్తం సగటున 30 గదులు ప్లాటుకు రూ.3లక్షల వరకు కూడా చెల్లించాల్సి వస్తోంది. కొనుగోలు సమయంలో వారికి ఈ విషయం తెలియకుండా కొనుగోలు చేసి తాజాగా నిర్మాణ సమయంలో భారీగా కట్టాల్సి వచ్చి అల్లాడిపోతున్నారు. వీటిపై రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, డీటీసీపీ పంచాయతీ ఇలా పలు శాఖల పర్యవేక్షణ వీటిపై ఉన్న ఎవరూ ఏమీ పట్టించుకోవడం లేదు.రియల్ ఎస్టేట్ వ్యాపారులకు గతంలో అధికారంలో ఉన్న పార్టీ పెద్దల అండదండలు బాగా ఉన్నాయి. తమ పలుకుబడితో అధికారులపై ఒత్తిళ్లు తెచ్చి కొన్నిచోట్ల వెంచర్లలో ఏకంగా ప్రభుత్వ అసైన్డ్‌భూములు అక్రమించేశారు. చెరువుల తూము కాలువలను సైతం కబ్జా చేసి ప్లాట్లుగా అమ్మేస్తున్నారు. రియల్టర్లు కాల్వల్లో మట్టిపోసి పూడ్చేస్తున్నారు.

**లేఅవుట్లకు ముఖ్యమైన నిబంధనలు ఇవీ..**

వ్యవసాయ భూమి ప్రభుత్వానికి నిర్ణీత ఫీజు చెల్లించి విధిగా రెవెన్యూ అధికారుల నుంచి వ్యవసాయేతర భూమిగా మార్చాలి. లేఅవుట్లలో పట్టణాలు అయితే ప్రధానరోడ్డు 40 అడుగులు, అంతర్గత రోడ్లు 33 అడుగులు ఉండేలా వేయాలి. గ్రామాల్లో అయితే ప్రధాన రోడ్డు 30 అడుగులు, అంతర్గత రోడ్డు 20 అడుగులు కనీసం ఉండాలి.ప్రజల సామూహిక అవసరాల కోసం మొత్తం లేఅవుట్ భూమిలో 10 శాతం కేటాయించాలి. రోడ్డు, డ్రైన్లు, విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలి. ప్రతి లే అవుట్‌కు సంబంధిత శాఖలైన టౌన్ ప్లానింగ్, లేదా పంచాయతీ అనుమతి పొందాల్సి ఉంటుంది.

**ఇప్పుడు సమస్య ఏమిటంటే...**

ప్రభుత్వం మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. చిలకలూరిపేట నియోజకవర్గానికి మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఎమ్మెల్యేగా గెలుపొందారు. గతంలో మాదిరి అక్రమ లేఅవుట్‌ల వ్యాపారం కొనసాగించాలని కొంతమంది భావించారు.

అయితే ప్రజలకు, అటు ప్రభుత్వానికి నష్టం చేకూర్చే ఏ పనిని తాను అనుమతించేది లేదని ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు.అంతే కాకుండా అక్రమ లేఅవుట్‌లపై చర్యలు తీసుకోవాలని ఆధికారులకు అదేశించారు. ఈ చర్యే అక్రమ వ్యాపారులకు కంటగింపుగా మారింది. ప్రత్తిపాటిపై విమర్శలు ఎక్కుపెట్టారు. అయితే ప్రత్తిపాటి పుల్లారావు మాత్రం వీటిని పట్టించుకోకుండా తన దారి రహదారి అంటూ ప్రజాప్రయోనాలే ముఖ్యమంటూ కొనసాగుతున్నారు. మరి కొన్ని రోజుల్లోనే అక్రమ లేఅవుట్‌లపై కఠిన చర్యలు ఉండే అవకాశం లేకపోలేదు.

## చిరుమామిళ్ళలో పర్యటించిన

# కేంద్ర అధికారుల బృందం






**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 12:**

కేంద్రం ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగం సంయుక్త కార్యదర్శి, సీనియర్ ఐఎస్ అధికారి సోలోమోన్ ఆరోకీయా రాజ్ నాదెండ్ల మండలంలోని ఆదర్శ గ్రామం చిరుమామిళ్ళలో పర్యటించారు. జలశక్తి అభియాన్ కింద జలజీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనులను సొలొమోన్ ఆరోకీయా రాజ్ సారథ్యంలోని కేంద్ర స్థాయి అధికారుల బృందం పరిశీలించారు. ఇందులో భాగంగా లింగారావుపాలెం రోడ్డులో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు (మంచి నీటి చెరువు) వద్దకు చేరుకుని జలజీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పనులను ఆరా తీశారు. చెరువు రక్షణ కొరకు ఇనుప కంచె ఏర్పాటు చేసినట్లు అధికారులు వారికి తెలిపారు. చెరువు విస్తీర్ణం, పూర్తి స్థాయి నిల్వ సామర్థ్యం, గ్రామంలో ఉన్న మొత్తం జనాభా వివరాలను సొలొమోన్ ఆరోకీయా రాజ్ అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటుగా గ్రామంలో మైక్రో ఫిల్టర్, ఫిల్టర్ ఫ్లాట్ఫారం, హెడ్ వర్క్స్ దగ్గర పుంపు సెట్లు వంటివి ఈ పథకం కింద చేపట్టి వాటిని పూర్తి చేసినట్లు అధికారులు వివరించారు. అనంతరం ఓవర్ హెడ్ ట్యాంకులు ఉన్న ప్రాంగణంలో అధికారుల బృందం మొక్కలు నాటారు. ఆ తరువాత స్థానిక గ్రామ సచివాలయంలో గ్రామ మంచి నీటి పారిశుధ్య కమిటీ సభ్యులు, గ్రామస్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని కమిటీ సభ్యుల చేత నీటి నాణ్యత పరీక్షలు కూడా చేయించారు. గ్రామస్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సొలొమోన్ ఆరోకీయా రాజ్ తో పాటుగా కేంద్ర భూగర్భ,జల వనరుల శాఖఉన్నతాధికారి మాధవ్, జలజీవన్ మిషన్ జిల్లా అధికారి ఆర్డబ్ల్యూఎస్ సూపరిండెంట్ ఇంజినీర్ కిరణ్ కుమార్, సురేష్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ ఏడుకొండలు, ఎంపీడీవో షేక్ జాకీర్ హుస్సేన్, ఏపీవో పుష్పరాజు, ఎపిఎం సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి అల్లడి స్వాతి, టీఏ ముత్యాల రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు, జిల్లా కో ఆర్డినేటర్ రంగారావు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ సూర్య తేజ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సంఘాల సూచనలు పరిగణలోకి తీసుకోవాలి



**చింతపల్లి ఆగస్టు 12 పెన్ పవర్**

పాఠశాల విద్య, పని సర్దుబాటు ప్రక్రియలో ఉపాధ్యాయ సంఘాల సూచనలను పరిగణలోకి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య మండల, జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని కోరుతూ స్థానిక మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఓ 117, 128 ఆధారంగా పనిసర్దుబాటు చేయడం సరికాదని, పని సర్దుబాటు ప్రక్రియకు తాము తెలిపే అంశాలు పరిగణనలోకి తీసుకోవాల్సిందిగా కోరారు. అందులో ముఖ్యమైనవి జిఓ 117 మరియు 128 ద్వారా కాకుండా 2020లో విడుదల చేసిన జిఓ 53 ప్రకారం పని సర్దుబాటు చేయాలని, సీనియర్కు విల్లింగ్ అవకాశం కల్పించాలని, సీనియార్టీని లెక్కించినప్పుడు ప్యానల్ నంబర్ లేదా ర్యాంక్ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. దీన్ని మండల, డివిజన్ స్థాయి వరకే పరిమితం చేయాలని, పని సర్దుబాటు చేయనప్పుడు ఉపాధ్యాయని స్వంత మేనేజ్మెంట్లో గల ఖాళీలలో భర్తీ చేసిన తర్వాతనే ఇతర మేనేజ్మెంట్లలో నియమించాలన్నారు. 70% పైబడి అంగవైకల్యం కలిగిన ఉపాధ్యాయులను, 2025 ఏప్రిల్ 30లోపు పదవీ విరమణ చేయు ఉపాధ్యాయులను వారి పోస్టులను పని సర్దుబాటు నుండి మినహాయించాలని, ప్రైమరీ స్కూల్ హెడ్మాష్టర్ పోస్టులను విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా కొనసాగించాలన్నారు. 6 నుండి 10వ తరగతులు 10 సెక్షన్లు దాటిన సందర్భంలో 2వ హిందీ, 2వ పిఎస్ పోస్టులను కేటాయించాలని, ప్రాథమికోన్నత పాఠశాలల్లో జిఓ 60 మేరకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను కేటాయించాలన్నారు. అవసరాన్ని బట్టి మాత్రమే మిగులు నిర్ణయించాలని, ప్రాధాన్యత కేటగిరీ క్రింద బదిలీ పొందిన వారికి మినహాయింపు నివ్వాలన్నారు. ఇటువంటి పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని చర్చించే నిమిత్తం ఉపాధ్యాయ సంఘాలతో భౌతిక సమావేశం నిర్వహించిన తర్వాతనే పనిసర్దుబాటు చేయాలని కోరారు. లేకుంటే పనిసర్దుబాటు ప్రక్రియను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఫ్యాటో మండల మరియు జిల్లా నాయకులు గిడ్డి వరలక్ష్మి, భౌడు గంగరాజు, కుడుముల వెంకటరమణ, గెమ్మెలి మోహన్ రావు, లోచలి చిట్టి నాయుడు, పి.రమణమూర్తి నాయుడు, గెమ్మెలి కామేశ్వర రావు, గడుతూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత రక్త దాన శిబిరం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశాఖ ఫార్మసిటీ ఎండి డా”పిపి లాల్ కృష్ణ





**పరవాడ(పెన్ పవర్) ఆగస్టు 12**

రాంకీ ఫౌండేషన్ 18వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం రాంకీ పరిపాలన కార్యాలయ ఆవరణలో విశాఖ ఫార్మాసిటీ సహకారంతో రోటరీ క్లబ్ సౌజన్యంతో ఉచిత రక్త దాన రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా”పి.పి. లాల్ కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లాల్ కృష్ణ మాట్లాడుతూ భారత దేశంలో అవసరమైన మేరకు రక్త నిది కేంద్రం నందు రక్తం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వెనుక బడిన జిల్లాలు ఉమ్మడి విశాఖ , విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో గర్భిణీల ప్రసవ సమయంలో రక్తం అందక చాలా మంది మహిళలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ఈ సమస్య ను అధిగమించాలి అంటే ప్రతి ఒక్క పౌరుడు సంవత్సరానికి కనీసం 3 సార్లు రక్త దానం చేయాలని కోరారు . ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు రాంకీ



ఫౌండేషన్ వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఛైర్మెన్ కె. శ్రీనివాస రావు , విశాఖ ఫార్మాసిటీ డీజీఎం.



గిరిధర్ భక్షి , రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ కె .శ్రీకాంత్, విశాఖ ఫార్మాసిటీ , రాంకీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.కాగా ఈ ఉచిత రక్తదాన శిబిరంలో 150 మంది పాల్గొని రక్తదానం చేశారు.

## జలుమూరి అప్పారావు సేవలు మరువలేనివి



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 12**

ప్రజల మనిషి నిత్య సేవకులు దివంగత మాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జలుమూరి అప్పారావు సేవలు కొయ్యూరు మండలం ప్రజలు మరువలేనివాని కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు పలువురు కొనియాడారు. చీడిపాలెం పంచాయతీ సింగవరం కు చెందిన దివంగత జలుమూరి అప్పారావు 10 వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో సుమారు 400 మందికి అన్నదాన కార్యక్రమం జరిపారు.అనంతరం అప్పారావు సేవలను పలువురు రాజకీయ పార్టీల నేతలు, అధికార్లు స్థానిక ప్రజాప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమం లో సభ్యులు జలుమూరి నాగేశ్వరావు, చంద్రశేఖర్, వేంకట గిరిబాబు, గణబాబు, గోవిందు వారి కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను విధిగా తెరవకపోతే చర్యలు తప్పవు

### ఐసీడిఎస్ పిఓ విజయకుమారి



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు12**

సెక్టర్ పరిధిలో ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాలను విధిగా తెరవకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఐసీడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి విజయకుమారి అన్నారు. కొయ్యూరు మండల పరిధిలో ఉన్న పి. మాకవరం, భీమవరం, ములగలమెట్ట, గాంకొండ, గాదిగుమ్మి, వలసంపేట అంగన్వాడీ కేంద్రాలను సోమవారం పిఓ విజయకుమారి తనిఖీ చేశారు. ఆయా సెంటర్ల లో గర్భిణీ, బాలింతలకు అందించే పౌష్టికాహార సరుకులు, రికార్డులను ఆమె తనిఖీ చేశారు. అనంతరం కేంద్రాల పరిసరాలలో పారిశుధ్య నివారణ, నీటి సౌకర్యం ఇతర వాటిని పిఓ తనిఖీ చేశారు. సీజనల్ గా ప్రభలే వ్యాధుల పట్ల ముందు జాగ్రత్త గా శుభ్రత పాటించండని వారికీ ఆదేశించారు. అనంతరం ఏర్పాటు చేసిన గర్భిణీ, బాలింతలు, తల్లులు సమావేశం లో పి ఓ మాట్లాడుతూ ...ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్త లు పాటించాలని, పోషణ కలిగే పదార్ధాలు తీసుకుని ఫ్రీ డెలివరీ అయ్యేలా గర్భిణీ లు మెలగాలి అన్నారు, తల్లులు తమ పిల్లలను విధిగా సెంటర్ కు పంపించే విధంగా చూడాలని కోరారు. సమావేశం లో సూపరవైజర్ కొండమ్మ, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లలు తల్లిలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ర్యాలీ

### -పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి షియాజ్ ఖాన్




**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఆగష్ట్ 12 )**

మాదక ద్రవ్యాల దుర్వినియోగం, నిర్మూలన లక్ష్యంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వివిధ కళాశాలల విద్యార్థి, విద్యార్థినులుతో స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుంచి శ్రీకన్య కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి పి. షియాజ్ ఖాన్ మాట్లాడుతూ యువత మత్తు బారిన పడి తమ చదువు, భవిష్యత్ ను పాడుచేసుకోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. ఒక్కసారి అలవాటు పడి బానిసలైన వారు వీటిని సంపాదించడానికి ఎంతటి నేరాలు చేయడానికైనా వెనుకాడరు అన్నారు. మాదక ద్రవ్యాల నిరోధానికి ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్స్టెన్సెస్ చట్టం చేసింది అన్నారు. వీటికి బానిసలైన వారు డ్రగ్ అడిక్షన్ కేంద్రాలను సంప్రదించి చికిత్స పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారి జయరాం, డీఎస్పీ, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, ఎంఇఓ నాగేంద్ర, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మెట్టా ప్రభాకర్, అనిమిరెడ్డి శివకృష్ణ మరియు పోలీస్ అధికారులు, న్యాయవాదులు, వివిధ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల దుర్వినియోగ రహిత సమాజమే లక్ష్యం

### చింతపల్లి ఎంపీడీవో సాయిబాబా పిలుపు



**చింతపల్లి ఆగస్టు 12 పెన్ పవర్**

మాదకద్రవ్యాల దుర్వినియోగ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చింతపల్లి ఎంపీడీవో సాయిబాబా పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల రహిత భారతదేశాన్ని రూపొందించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన నశా ముక్త్ భారత్ ప్రచారంలో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు వివరించామన్నారు. సమాజంలో మాదకద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించాలని కోరారు. విద్యార్థులు యుక్త వయసులో చెడు వ్యసనాలకు బానిస కావద్దని, చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఈ ఓ ఆర్ డి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జీవందాన్

### స్థాపించడంలో కృషి చేసిన విశాఖ అపోలో హాస్పిటల్ డాక్టర్ టి రవి రాజు

**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు 12**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ 2015లో ఏర్పడి,తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత. డాక్టర్ టి రవి రాజు. ఏపీఎస్ఎన్ వ్యవస్థాపక అధ్యక్షునిగా ఉమ్మడి ఆంధ్రప్రదేస్ లో జీవందాన్ (అవయవ మార్పిడి కార్యక్రమం) స్థాపించడంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ సంవత్సరం వార్షిక ఏపీ ఎస్ ఎన్ సమావేశం తిరుపతిలో ఆగస్టు10,11 తేదీలలో నిర్వహించారు. సోమవారం శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ యొక్క నెఫ్రాలజీ విభాగం లో జరిగిన కార్యక్రమాలకు ఆదిత్యమిచ్చింది. ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి దాదాపు 200 మంది నెఫ్రాలజిస్టులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. డాక్టర్ టి. రవిరాజు గౌరవార్థం వార్షిక ప్రసంగం ఈ సంవత్సరం నుండి ప్రారంభమైంది. ప్రతి సంవత్సరం ఏపీఎస్ఎన్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ గోల్డ్ మెడల్ ఓరేషన్ను అందించడానికి ప్రఖ్యాత నెఫ్రాలజిస్ట్లు ఆహ్వానించబడతారు. ఈరోజు జరిగిన ప్రారంభ ప్రసంగాన్ని చెన్నైకి చెందిన ప్రఖ్యాత నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జార్జి అబ్రహం అందించారు .డాక్టర్ అబ్రహం భారతదేశంలో పెరిటోనియల్ డయాలసిస్ ప్రక్రియ లో అగ్రగామిగా ఉన్నారు. ఆయన



భారతదేశం అంతటా పెరిటోనియల్ డయాలసిస్ యొక్క ఒక రూపమైన సిఎపిడి ని ప్రాచుర్యంలోకి తెచ్చారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్విమ్స్ డైరెక్టర్ మరియు వీసీ డాక్టర్ ఆర్వీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలను పాటించని స్కూల్ బస్సులు ఆటోలపై కేసులు నమోదు

### నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు -జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రాజారత్నం





**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు 12**

నిబంధనలను ఉల్లంఘించిన 4 స్కూలు బస్సుల మరియు 12 స్కూలు ఆటోల పై కేసులు నమోదు చేశామని, సోమవారం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆడివివరం, ఆనందపురం, పెందుర్తి,వేపగుంట, ఎన్.ఏ.డి, మద్దిలపాలెం, యం.వి.పి కోలనీ, గంభీరం, బోయపాలెం, ప్రాంతాలలో స్కూలు మరియు కాలేజీ బస్సుల పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వివిధ రకాల నిబంధనలను ఉల్లంఘించిన 4 బస్సుల పై కేసులు నమోదు చేయడం జరిగిందనీ, ఆలాగే స్కూలు ఆటో ల పై తనిఖీ చేసి నిబంధనలను ఉల్లంఘించిన 12 ఆటో ల పై కేసులు

నమోదు చేయడం జరిగిందనీ మోటార్ వాహన తనిఖీ అధికారులు తెలియజేశారు. 13.06.2024 నుండి సోమవారం వరకు 86 కేసులు నమోదు చేసి 9 బస్సులను సీజు చేయడం జరిగింది. అలాగే 38 ఆటో ల పై కేసులు నమోదు చేసి 5 ఆటోలను సీజు చేయడం జరిగింది. ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికార్లు, బి బాలాజీ రావు,మాధవి, రాజా రావు. ఏ.యం.వి.ఐ లు పి శిరీష, సుమన్ కుమార్, దుర్గా ప్రసాద్,పార్వతి, తదితరులు పాల్గున్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా ఈ విధమైన తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలియజేసారు.

## కనకల దిబ్బ ప్రాంతాన్ని పర్యటించిన దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 12 :**

దక్షిణ నియోజకవర్గం లో 31 వార్డ్ పరిధిలో కనకల దిబ్బ ప్రాంతం లో శిథిలావస్థలో వున్న భవనం ను కూల్చివేస్తున్న నేపథ్యంలో భవనానికి చుట్టుపక్కల ఉన్న వాంబే కాలనీ ప్రజలు భయభ్రాంతులకు గురై స్థానిక ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ దృష్టికి పలువురు స్థానిక నేతలు తీసుకురాగా, వెనువెంటనే సంఘటన స్థలానికి ఎమ్మెల్యే వంశీ చేరుకొని ప్రజలను సమస్యను అడిగి తెలుసుకున్నారు. శిథిలావస్థలో ఉన్న భవనం కు అనుకొని వున్న ప్రజల సమస్యలను పరిష్కరించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా చూడాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులూ కలిగిన తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం 34 వార్డ్లో జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాగోతి గణేష్ ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం గణేష్ తో కేక్ చేయించి పెళ్లిరోజు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామంలో మెడికల్ క్యాంప్

**అరకుల పెన్ పవర్ ఆగస్టు 12**

అల్లూరి జిల్లా ఏజెన్సీ అరకులోయ నియోజకవర్గం మండలంలోని గన్నెల పంచాయితీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పూజారిబంధ గ్రామంలో సోమవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు, వివరాలు ఇలా ఉన్నాయి గన్నెల (సబ్ సెంటర్) ఉప ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మారుమూల గ్రామమైన పూజారిబంధ గ్రామంలో హెల్త్ అసిస్టెంట్ భారికి గంగాధర్ అధ్యక్షతన మెడికల్ సిబ్బందితో గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు, అనారోగ్యంతో మెడికల్ క్యాంపులో వచ్చిన రోగులకు వైద్య సిబ్బంది సహాయముతో పరీక్షించి, రక్త పరీక్షలు నిర్వహించి వ్యాధులను గుర్తించి ఉచిత మందులను పంపిణీ చేశారు, వ్యాధిగ్రస్తులకు సీజనల్ వ్యాధి పట్ల అవగాహన పరిచి అనేక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, మెడికల్ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

